స్థాపితము 1926 రిజిస్టర్ నంబ 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 14 సంచిక: 337 :: హైదరాబాద్ మంగళవారం 26 - 12 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101601

మార్చి 10న రాష్ట్రమంత్రివర్గం రాజీనామా

సంభవమని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, డిసెం 25: జనరల్ ఎన్నికల అనంతరం శాసనసభ కాంగ్రెసుపార్టి కొత్త నాయకుని ఎన్నుకొనుటకు వీలుగా వచ్చే మార్చి 10వ తేదీన శ్రీ దామోదరం సంజీవయ్య నాయకత్వాన ఏర్పడిన మంత్రివర్గం రాజీనామా యిస్తుందని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మంతెన వెంకట్రాజు నిన్న మానుకోట కాంగ్రెస్ మరిపెడలో పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు. శ్రీ వెంకట్రాజు మంత్రివర్గ సభ్యులతో కలసి మానుకోట ప్రాంతంలో ఎన్నికలపర్యటన జరుపుతున్నప్పుడు వెంటవున్న పత్రికావిలేఖరులతో ఆయన ఈ విషయాన్ని చెప్పారు.

తొలిసారిగా బ్రెజ్నేవ్ ఏనుగు స్వారీ

జైపూర్, డిసెం 25: సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నేవ్ నేడు తన జీవితంలో మొట్టమొదటి సారిగా ఏనుగు అంబారీ మీద ఎక్కి స్వారీ చేశాడు. ఈ అనుభవం చాల అద్భుతంగాఉందని ఆయన అన్నాడు. సుందరగజం అను పేరుగల 45 సంవత్సరాల వయస్సు, 15 అడుగుల ఎత్తుఉన్న ఏనుగుమీద అంబారీలో బ్రెజ్‌నేవ్ నేడు స్వారీచేశాడు, ఇదేఏనుగుపై బ్రిటన్ రాణి ఎలిజబెత్ కూడా స్వారీచేసివుంది.

కాంగ్రెసు ప్రతికూల పక్షాలచాటున కమ్యూనిస్టుల మనుగడ

'తెలిసినట్లే వ్రాస్తుంటే బాధపడు తున్నాను'

మీరు రాష్ట్ర నాయకత్వం స్వీకరించ నున్నారా' అన్నప్రశ్నకు శ్రీసంజీవరెడ్డి జవాబు

హైదరాబాద్, డిసెం 25

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకత్వాన్ని తిరిగి శ్రీ సంజీవరెడ్డి చేపట్టనున్నట్లు యీమధ్య కొన్ని పత్రికలలో వెల్వడుతున్న వార్తల్నిగురించి నేడు విలేఖరులు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిని స్వయంగా ప్రశ్నించగా "ఈ రకరకాల వార్తలన్నింటినీ చూసి నిజంగా బాధపడుతున్నాను. ఢిల్లీలోజరుగుతున్న చర్చలకు హాజరై వ్రాస్తున్నట్లే వ్రాస్తున్నారు. దీనివలన ఎవరికీ మేలు జరుగదు" అని జవాబిచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి నేడు న్యూఢిల్లీకి పోతూ విమానాశ్రయంలో కొంత సేపు ఆగిన సందర్భంగా విలేఖరులు ఆయనను కలిశారు. ఇటీవలగా శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర నాయకత్వం స్వీకరించడంతోపాటు శాశ్వత సిద్దూరాణాచలం నుండి అసెంబ్లీకే పోటీ చేయనున్నట్లు కొన్ని పత్రికలు వ్రాశాయి. దానికితోడుగా ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పార్లమెంటుకు పోటీ చేస్తారనీ, లేదనీ రకరకాల ఊహాగానాలు ప్రచురించబడుతున్నాయి. ఈ వార్తలదృష్ట్యా విలేఖరులు శ్రీ సంజీవరెడ్డిని ప్రశ్నించగా ఆయన పైజవాబు నిచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి అనంతపురం జిల్లాలోనిజనవస్త్రగ్రామం ఇల్లూరునుండిఢిల్లీకి వెళ్తూఇక్కడాగారు.

కాంగ్రెసు అధ్యక్షుడుగా తనతక్షణ కర్తవ్యం రానున్న ఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థుల గెలుపునకు పనిచేయటమేననీ ఈ విషయంలో ఒక అభ్యర్థికి మరో అభ్యర్థికి మధ్యగాని ఒకరాష్ట్రానికి మరో రాష్ట్రానికి మధ్యగాని తన కేమీ భేదదృష్టిలేదనీ కూడా శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కాంగ్రెసు పాట్నా మహాసభల అనంతరం తాను అస్సాం, బెంగాల్, బిహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రాలలో పర్యటిస్తాననీ దక్షిణాదిన ఫిబ్రవరి ఒకటవ వారంలో ఎన్నికల పర్యటన ప్రారంభిస్తాననీ ఆంధ్రప్రదేశ్‌లో వారం, పది దినాలు పర్యటించి ఆ పిమ్మట మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలకు పోతాననీ శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు.

శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇలా అన్నారు:

"నేను కాంగ్రెసు క్రమశిక్షణ కగిన కార్యకర్తను. నేను సంస్థకు కొత్తవాణ్ణికాను. క్రమశిక్షణతో గత 30 సంవత్సరాలుగా సంస్థకు సేవచేస్తున్నాను. అలాగే ముందు కూడా చేస్తాను. దేశసేవకు ప్రజాసేవకు నన్ను ఎక్కడ నియోగిస్తే అక్కడ సంతోషంతో పనిచేస్తాను."

కొలంబియాలో ప్రేలుడు ప్రమాదం

48 మంది మృతి, 100 మందికి గాయాలు

విమా (పెరు), డిసెం 25

కొలంబియాలోని బుగాఅనుచోట ఒక మత సమ్మేళనం జరుగుతుండగా పెద్ద ప్రేలుడు ప్రమాదం సంభవించి 48 మంది చనిపోయారు, 100 మంది గాయపడినారు. గాయపడినవారిలో 20 మంది స్థితి ప్రమాదకరంగా ఉందని కొలంబియా రేడియో బ్రాడ్‌కాసు వలన తెలుస్తున్నది.

కుటుంబనియంత్రణ ఉద్యమంపైసందేహం

అది జనాభా పెరుగుదలను నిరోధించ జాలదేమోనని వైద్యమంత్రి అనుమానం

హైదరాబాద్, డిసెం 25

జనాభా పెరుగుదలను సమర్థవంతంగా నిరోధించడానికి కుటుంబ నియంత్రణోద్యమము అంతగా లాభం ఉంటుందని తాను భావించడంలేదని నేడు వైద్యమంత్రి శ్రీ పి.వి.జి. రాజు తెలిపారు.

రాష్ట్ర కుటుంబ నియంత్రణ సంస్థ, వారిసుధార్ సొసైటీల కార్యాలయాలకు, కుటుంబ నియంత్రణ సంస్థ వారి తెలుగు త్రైమాసిక పత్రిక "కుటుంబమిత్ర"కు ప్రారంభోత్సవం జరిగిన యీ సాయంత్రం వేళకు శ్రీ పి.వి.జి. రాజు అధ్యక్షత వహించారు.

రాజకీయ, ఆర్థిక, సాంఘిక కార్యక్రమ చైతన్యం ఎక్కువగా ఉన్నప్పుడెల్ల జనాభా పెరుగుతుంటుందనీ యీనాడు భారతదేశంలో బ్రహ్మాండమైన కార్యక్రమ చైతన్యం ఉందనీ అందువల్ల గర్భనిరోధక సాధనాల్ని ఉచితంగా పంచిపెట్టినప్పటికీ కుటుంబ నియంత్రణోద్యమంవల్ల జనాభానిరోధం జరుగుతుందని తానుకోవనీ శ్రీ రాజు అన్నారు.

సాంఘిక సంక్షేమం, కుటుంబ నియంత్రణ, ప్రసూతి సంక్షేమం, శిశు సంక్షేమ శాఖలన్నీ ఒకే డైరెక్టర్ క్రింద వీలుంటే అవసరమైతే ఒకే మంత్రి క్రింద ఉండడం ముఖ్యమని కూడా శ్రీ పి.వి.జి. రాజు అన్నారు.

కార్యాలయాలకు, పత్రికకూ ప్రారంభోత్సవం జరిపినముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కుటుంబ నియంత్రణం అవసరమైన పేదవర్గాలలో కుటుంబ నియంత్రణాదర్శాల ప్రచారము అతి ముఖ్యమనీ పత్రికద్వారా ప్రజల్ని కుటుంబ నియంత్రణోన్ముఖుల్ని చేయగలుగుతారని ఆశిస్తున్నానని అన్నారు.

యు.పి.లో 118 గురిమృతి

చలిగాడ్పుల తీవ్రత

లక్నో, డిసెం 25

ఉత్తరప్రదేశ్‌లో చలిగాడ్పులవల్ల యిప్పటికి మృతుల సంఖ్య 1183కి పెరిగింది. సుల్తాన్‌పూర్ జిల్లాలో 6, ఫైజాబాదుజిల్లాలో 9 మంది చనిపోయారు.

లక్నో నగరంలోను, జిల్లాలోను కలిపి మొత్తం20మంది చనిపోయారు.

యు.పి. ప్రభుత్వం చలిగాడ్పుల బాధితులకు తగు సహాయం చేయదానికై ప్రతి జిల్లాకు 1500 రూపాయలను మంజూరుచేసి కలెక్టర్ల అధీనాన ఉంచింది.

గత 9 దినాల చలిగాడ్పు తీవ్రతకులోనై కాన్పూర్ నగరములోను, జిల్లాలోను యిప్పటికి 58 మంది చనిపోయినట్లు నేడు వెల్లడించబడింది.

ఈ చలి తీవ్రతవల్ల నీటి సరఫరా ప్రవాహగమనంలో ఆటంకాలు ఏర్పడి నీటిపంపులు స్తంభించినందున ఆదివారం నాడు నగరంలోని రెండుప్రాంతాలకు నీరు అందలేదు. వెంటనే ఈ నీటి పంపులు బాగుచేయబడ్డాయి.

బ్లాంకెట్లు, ఇతర చలినివారక పరికరాలు పేదవారికి అందజేయబడుతున్నాయి.

ఫైర్ బ్రిగేడ్ టాంకర్ సైకిల్‌షాపులో జొరబడిన ప్రమాదంలో ఇద్దరిమృతి

—అసిఫ్‌నగర్‌లో రోడ్ ప్రమాదం

హైదరాబాదు, డిసెంబర్ 25

అసిఫ్‌నగర్‌లోని ఒక ఇరుకు చౌరాస్తావద్ద ఫైర్ బ్రిగేడ్‌కు చెందిన నీటిటాంకర్ ఒక సైకిల్ రిపేరింగు దుకాణములోకి ప్రవేశించిన ప్రమాదములో ఇద్దరు చనిపోయారు, 8 మందిగాయపడ్డారు.

నేటి సాయంత్రము టోలిచౌకీ వద్ద సంభవించిన అగ్నిప్రమాదములో మంటలనార్పడానికి వెళ్ళుతున్న ఫైర్ బ్రిగేడ్‌వారి నీటి టాంకర్ అసిఫ్‌నగర్‌లో ఒక ఇరుకు చౌరాస్తాలో మలుపు తిరుగుతూ ఎదురు వచ్చిన ఒక సైకిలిస్టును కాపాడే ప్రయత్నములో ఎదురుగా రిపేరింగు దుకాణం [illegible] ఢీకొట్టింది. ఎదురుగా దుకాణములో ఉన్న వ్యక్తి రుస్తుంఅలీ వెంటనే మరణించాడు. గాయాలతో ఆసుపత్రికి చేర్చబడిన వలీయుద్దిన్ అను వాతడు కూడా మరణించాడు. ఈ ప్రమాదములో మూడు సైకిళ్లు, నాలుగు సైకిల్ రిక్షాలూ ముక్కలు ముక్కలయిపోయాయి. నీటిటాంకర్ డ్రయివరును అరెస్టుచేశారు.

ఫైర్ సర్వీసెస్ అడిషనల్ డైరెక్టర్ సయ్యద్ హుస్సేన్, పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. వి. రాజేశ్వరరావు ప్రమాద స్థలానికివచ్చి పరిశీలించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మీర్జాఖలీల్ బేగ్, ట్రాఫిక్ సబ్‌ఇన్‌స్పెక్టర్ మహ్మద్ సర్దార్ హుస్సేన్‌లు దర్యాప్తు ప్రారంభించారు.

ఈ ప్రమాదంలో గాయపడినవారు వీరు: నయసూజీ, హబీబ్ అహ్మద్, ఉపాధ్యాయుడు, షేక్ అహ్మద్, సత్తెయ్య, మహ్మద్ మౌలానా, హాఫీజ్ అహ్మద్, మరొకరి పేరు తెలియలేదు.

గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి ప్రమాద కరంగా ఉంది.

జాతీయైక్యతకై ఏకలిపి అవసరంలేదు

ఆంధ్రప్రదేశ్ ఉర్దూమహాసభ తీర్మానం

హైదరాబాదు, డిసెం 25

ఆంధ్రప్రదేశ్ ఉర్దూ మహాసభవారు జాతీయ సమైక్యతకై కేంద్రప్రభుత్వం కావిస్తున్నకృషి నభినందిస్తూ జాతీయైక్యతా సాధనకు దేశ భాషలన్నింటికీ ఒకేలిపి ఉండాల్సిన అవసరం లేదని తీర్మానించారు.

జాతీయైక్యతకు ఏకలిపికి ఏమీ సంబంధంలేదనీ లిపి భాష ప్రత్యేకతకు గుణగణాలకు చిహ్నం అని తీర్మానంలో పేర్కొనబడింది.

మూడుదినాలుగాసాగుతున్నఆంధ్రప్రదేశ్ ఉర్దూమహాసభలు నేడు ముగిశాయి.

దేశవైభవోన్నతికి ప్రగతికి అనుగుణముగా సృజనాత్మక రచనల ద్వారా జాతీయైక్యత సాధించాలని ఉర్దూరచయితలకు సాహిత్యకులకు విజ్ఞప్తి చేయబడింది.

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య గ్రంథముల ఎగుమతి దిగుమతులపై నిబంధనలు ఉండరాదని ఉర్దూ ప్రచారానికి యిది ఆసువయిన విద్యతి కాదనీ, కూడా అభిప్రాయం వెల్లడించబడింది. ఈ నిబంధనల తొలగింపునకు, ఉర్దూ రచయితల గ్రంథాల ప్రచురణకు సహకార ప్రచురణసంస్థ ఏర్పాటునకు అంజుమన్ తరఫున ఉర్దూను కోయతూ తీర్మానించబడింది.

జనవరి 3న కటాంగా పార్లమెంటు సమావేశం

జోంబే అదౌలా ఒప్పందాన్ని చర్చించేందుకు

బ్రాజ్‌విల్లి, డిసెం 25

గతవారం కిటోవాలో ప్రసిడెంట్ షోంబే కాంగో కేంద్ర ప్రధాని అదౌలాతో చేసుకున్న ఒప్పందాన్ని చర్చించడానికి జనవరి 3వతేదీన ఎలిజబెత్‌విల్లిలో కటాంగా పార్లమెంటు సమావేశమవుతుంది.

లియోపాల్డువిల్లిలోని కాంగో కేంద్ర పార్లమెంటులో కటాంగా ప్రతినిధులు ఎలిజబెత్‌విల్లినుండి ఈనెల 27న ప్రయాణమవుతారు.

.....

బాదుషాహి అఘూర్ ఖాన్‌లో యీ నెల 26, 27 తేదీలలో మౌలానా అఫీజుర్ రహమాన్ ఎం. పి. అధ్యక్షతన "మతవిద్య"పై గోష్ఠి

నిర్వహించబడుతుంది. జమయిత్ ఉలేమా ప్రధానకార్యదర్శి మౌలానా అబ్దుల్లా షా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

ఆల్మోరాకు భూకంపపుతాకిడి

ఆల్మోరా, డిసెంబర్ 25

నిన్న రెండుమార్లు ఆల్మోరాకు స్వల్పంగా భూకంపపు తాకిడి తాకింది.

గూండాచర్యలను ప్రభుత్వం సహించదు

మానుకోట ఎన్నికల సభలో ముఖ్యమంత్రి హెచ్చరిక

అధికారఅభ్యర్థుల్ని ఎదిరించే ముఠాప్రముఖుల నుండి జాగ్రత్తఅని ప్రజలకు తెలివిడి

మానుకోట, డిసెంబర్ 25

కాంగ్రెసు అధికార అభ్యర్థులను ఎదిరించే ముఠా ప్రముఖుల్ని కాంగ్రెసు సహించజాలదనీ, అదనుకు కాంగ్రెసు వ్యతిరేక పక్షాల నాశ్రయించి ఎన్నికలు వెళ్ళదీయదలుస్తున్న కమ్యూనిస్టులవైఖరుల్ని ప్రజలు గ్రహించాలనీ ముఖ్యమంత్రి యిక్కడ హెచ్చరించారు.

గూండాచర్యలు యెక్కడ ప్రబలినా నిర్దాక్షిణ్యంగా వాటిని అణచి వేయటం జరుగుతుందని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న సాయంత్రం మానుకోట మున్సిపల్ క్రీడాస్థలంలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

కమ్యూనిస్టుపార్టీ అవకాశవాదాన్ని అనుసరిస్తోందని భారత సరిహద్దులలో జరిగిన చైనా దురాక్రమణ పట్ల సానుభూతి వైఖరిని అవలంబించిందని ఆపార్టీ ప్రజల మద్దతు కోల్పోయిందని పేర్కొంటూ కాంగ్రెసును వ్యతిరేకించే పార్టీలను ముఠాలను అంటి పెట్టుకొని వాటి ఆశ్రయంలోవుండటానికికమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

కాంగ్రెసులో ముఠాతత్వాన్ని తనమంత్రివర్గ సభ్యుడుగావున్న వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ చేస్తున్న ప్రచారాన్ని ఖండించియీ వ్యతిరేక ప్రచారానికి పూనుకొన్న కాంగ్రెసులోని యొక్క ముఠాకు చెందిన శ్రీ రఘోత్తమరెడ్డి అనుసరిస్తున్న వైఖరి దృష్ట్యా ఆయనపై సంస్థ క్రమశిక్షణచర్యలు తీసుకొంటుందని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రభల ఊరేగింపు

పశుసంవర్ధక పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు అధ్యక్షత వహించారు. సభకు ముందు ప్రభలు త్రివర్ణ పతాకాలు అమర్చిన యెడ్లబండ్లు, పరిసర ప్రాంతాలకు చెందిన 150 గ్రామాలకు చెందిన ప్రజలతో కూడినపెద్ద ఊరేగింపు ఒకటి బయలుదేరి తీయబడినది. ఇదిఒక మైలుదూర మాత్రమించింది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పబ్లిక్ వర్క్సు, ఆర్థిక, వ్యవసాయ శాఖలమంత్రులు శ్రీ యు. సుబ్బారావు, అల్లూరి సత్యనారాయణ రాజు, కామ బ్రహ్మానందరెడ్డి, ఎన్. రామచంద్రారెడ్డి ప్రభృతులు పుష్పమాలాలంకృతులై టాపులేని జీపులో ఊరేగింపు ననుసరించి పురవీధుల గుండా పయనించారు. 12 మైళ్ళ దూరంలో వున్న మరిపెడ్ గ్రామంనుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి బృందం మానుకోటకు వచ్చారు. దారిలో గుమిగూడిన ప్రజలు వీరినిచూచి జయజయ ధ్వానాలుచేశారు. హరిజనులు ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పించారు. ఈపర్యటనలో పాల్గొన్నమంత్రులుసపరివారంగా కొరివిగ్రామానికి అక్కడి వీరభద్రస్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. మానుకోటలో సభ ప్రారంభమయ్యే సమయంలో జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. వెంకటరెడ్డి పట్టణ మున్సిపాలిటీ, మండల కాంగ్రెసు సంస్థలు ఐ. ఎన్. టి. యు. సి. సంస్థ మంత్రులకు వినతి పత్రాలు అందజేశాయి.

ఐ. ఎన్. టి. యు. సి. అందచేసిన వినతి పత్రంలో తులారం యిరిగేషన్ ప్రాజెక్టును మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందని అభ్యర్థించింది.

వ్యవసాయ మంత్రి ప్రసంగం

సభలో వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కమ్యూనిస్టులు అనుసరిస్తున్న పంథాను వారియెత్తులను జేస్తున్న శుష్కవాగ్దానాలను పేర్కొని వాటిని ప్రజలుగమనించి కాంగ్రెసును బలపర్చ వలసిందని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసులోని యెరిరి ముఠాను శ్రీ రఘోత్తంరెడ్డి నాయకత్వాన నంస్థకు వ్యతిరేకంగా సాగిస్తున్న కార్యకలాపాలను ఒకకంట కనిపెట్టవుండవలసిందని వాటి ప్రభావానికి గురికావద్దని ఆయన చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మంతెనవెంకట్రాజు తమ ప్రసంగంలో కమ్యూనిస్టులు కాంగ్రెసు ఎన్నికలందు ఓడించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొన్నారని వారికింకొక కార్యక్రమమంటూ లేదన్నారు. పార్లమెంటు సభ్యులు శ్రీ ఇ. మధుసూదనరావు జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులనే బలపర్చ వలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

రాజ్యాంగ సూత్రాల వివరణ

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తమ గంభీరోపన్యాసంలో భారత రాజ్యాంగాన్ని ప్రస్తావించి అది పేదలకు సంబంధించి అణగద్రొక్కబడ్డ వారికి న్యాయం చేకూర్చే స్వరూపాన్ని కలిగివున్నదన్నారు. ప్రధాని నెహ్రూ నాయకత్వాన్ని బలపర్చ వలసిందని సభలో విజ్ఞప్తి చేశారు. అస్పృశ్యత తొలగింపుకయి రాజ్యాంగంలో పేర్కొన్న 17వ నిబంధన

బిహార్ రాష్ట్రంలో 42 చలి చావులు

పాట్నా, డిసెం 25

బిహార్ రాష్ట్రానికి తగిలిన చలిగాడ్పులవల్ల గత 8 దినాలుగా వివిధ ప్రాంతాల్లో చనిపోయిన వారిసంఖ్య 42 వరకూ ఉన్నట్లు తెలియవచ్చింది. నేడు పాట్నాలో ఉష్ణోగ్రత 35.9 డిగ్రీలు మాత్రమే ఉంది.

పాట్నా నగరంలోనే గత రాత్రి నలుగురు చనిపోయారు; వీరిలో బంకిపూర్ జైలులోని యిద్దరు ఖయిదీలుకూడా ఉన్నారు. మాంఘీర్‌లో మరిముగ్గురు మరణించారని తెలిసింది. పూర్ణియా జిల్లాలో ఆరుగురు చనిపోయారట. మణిహారీఘాట్ స్టేషన్‌లోని రైల్వేవర్కర్లు గతరాత్రి చలిబాధవల్ల షంటింగ్ డ్యూటీ నిర్వహించజాలనందున అక్కడనుండి బయలుదేరాల్సిన రైలు 7 గంటలు లేటుగా యీ ఉదయం బయలుదేరింది. పలామ్సా జిల్లాలో 4 గురు, సరన్ జిల్లాలో 5 గురు చనిపోయారు.

నేడందినవార్తలప్రకారం పాట్నాలో మొత్తం 11 మంది, మాంఘీర్‌లో 9, గయలో 7 గురు చనిపోయారు.

దృష్ట్యా గ్రామాలలో ముందు యీ సమస్య పరిష్కరించేందుకయి కృషి జరుగుటకు ఒక ప్రణాళిక రూపొందించబడినదని 80 లక్షల ఎకరాల మెట్టభూమిని భూమిలేని పేదలకు పంపిణీ చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఉత్తర్వులు ఇచ్చిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. కాంగ్రెసు కార్యకర్తల వల్ల శాంతి భద్రతలు లోపిస్తున్నాయని వచ్చిన ఫిర్యాదులను పురస్కరించుకొని వీటికి సాల్పడ్డ వారిపై కఠినచర్యలను తీసుకొనటమే కాక అలాటి వ్యక్తులకు లోబడ్డ అధికారులను కూడ శిక్షించటం జరుగుతుందని స్పష్టం చేశారు.

(వివరాలకై చూడుడు.)

కాంగ్రెస్ గుత్తాధికారం

పడగొట్టాలని పి.ఎస్.పి. చైర్‌మెన్ ప్రసంగం

బొంబాయి, డిసెం 25

మహారాష్ట్రంలో ప్రజా సోషలిస్టు పార్టీ ఎన్నికల ఉద్యమానికి పి.ఎస్.పి. చైర్‌మెన్ గంగాచరణ్ సిన్హా ప్రారంభోత్సవం చేస్తూ కాంగ్రెస్ పరిపాలనను అంతమొందించకపోతే దేశములో ప్రజాస్వామ్యఅభివృద్ధి కుంటుపడిపోగలదన్నారు.

కాంగ్రెసు మాక్కు సోషలిజం బూటకమని పట్టి అవకాశవాదంతో కూడుకొనిఉన్నదని శ్రీ సిన్హా అన్నారు.

ఇల్లెందు సీటును కమ్యూనిస్టులకు దక్కనివ్వరాదు

అసలు జిల్లాలో యీఒక్క స్థానముమీదనే వారు ఆశ పెట్టుకున్నారని ఆర్థికమంత్రి వివరణ

(మా విలేఖరి)

ఇల్లెందు, డిసెంబర్ 25

రానున్న జనరల్ ఎన్నికల సందర్భముగా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించుటకు రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 21వ తేదీన ఇచ్చటికి వచ్చారు. వారి వెంట జిల్లా పరిషత్తు అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెంగళరావు శ్రీసిద్ధారెడ్డి కూడా వచ్చారు. జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శులు శ్రీ తోటకూర వెంకటస్వయ్య, శ్రీ హీరాలాల్ మోరియా, పార్లమెంటు సభ్యులు శ్రీ కోట పున్నయ్య పార్లమెంటు అభ్యర్థులు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ పాలవంచ సమితి అధ్యక్షులు శ్రీ పిచ్చయ్య కూడా వారివెంట ఉన్నారు. కాలూకా కాంగ్రెస్ కార్యాలయంవద్ద శ్రీ దమ్మిలాల్ స్వాగత మిచ్చారు. కాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో కాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంఏర్పాటు గావించబడింది.

రానున్న ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులయిన శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మలను గెలిపించవలసిన అవశ్యకతను, కార్యకర్తలు భేద అభిప్రాయాలను విసర్జించాలని ఆదరు సైనికులలాగా గ్రామాలలోకి వెళ్ళి ప్రజలకు కాంగ్రెస్ ఆశయాలు, ప్రభుత్వప్రణాళికలనుగూర్చి తెలియపరచాలని ఉద్బోధించారు. కార్యకర్తలు గ్రూపువ్యవహారాలను దృష్టిలో వుంచుకొనిన కాంగ్రెసు అభ్యర్థులకు నష్టములు వాటిల్లునని ఒక్క సీటైనా జిల్లాలో ఇతరులకురాకుండా చూడాలని కూడా అన్నారు. అనంతరము శ్రీ తెలగం వెంగళరావు, శ్రీ సిద్ధారెడ్డి, శ్రీ హీరాలాల్ మోరియా, శ్రీ కోట పున్నయ్య ప్రభృతులు కూడా ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించాలని ప్రసంగించారు. కమ్యూనిస్టులు యీ ఒక్క నియోజక వర్గములోనే కొంత ఆశ పెట్టుకొన్నారని, అందరు కలిసి పనులుచేసిన యీనియోజకవర్గములో కూడా కాంగ్రెసు అభ్యర్థి తప్పక నెగ్గునని అంటూ పట్టుదలతో కాంగ్రెసువారు కృషి చేయాలని అభ్యర్థించబడింది.

పాక్ నియంతకు భోపాల్ ముస్లింల హెచ్చరిక

శత్రుచర్యలకు పూనుకుంటే భారత ముస్లింలు సహించబోరని ప్రకటన

భోపాల్, డిసెంబరు 25

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి "ఇతర పద్ధతుల్ని" అనుసరిస్తామంటూ యీ మధ్య పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ చేసిన బెదిరింపుప్రకటనల పట్ల నిరసన తెలుపుతూ ముగ్గురు భోపాల్ ముస్లిం ప్రముఖులు నేడొక సంయుక్త ప్రకటన చేశారు.

అయూబ్ ఖాన్ చేస్తున్న బెదిరింపు ప్రకటనలవల్ల ఉభయదేశాల మధ్య తీవ్ర వాతావరణం పెరగడమేతప్ప నిర్లిప్త విధానం నుండి ఇండియా ఏ మాత్రం తొలగడం జరుగదని వారు పేర్కొన్నారు.

కాశ్మీర్ జాతీయ ఫ్రంట్ భోపాల్ యూనిట్ అధ్యక్షుడుప్రఖ్యాత ముస్లిం మత నాయకుడుఅగు మౌలానాఖలీల్ అన్సారీ, మధ్యప్రదేశ్ అసెంబ్లీ మాజీ సభ్యుడు జలాల్ ఖురేషీ, భోపాల్ మున్సిపల్ బోర్డు సభ్యుడు డా॥ మహ్మద్ అదీల్‌లు యీ ప్రకటన చేశారు.

అయూబ్ ఖాన్ చర్యలు ఇండియా పాకిస్తాన్లను యుద్ధరంగానికి దగ్గర చేస్తున్నాయనీ పాకిస్తాన్‌లోని ఆర్థిక దస్థితినుండి ప్రజలమనస్సుల్ని దూరం చేయడానికి అయూబ్ ఖాన్ కాశ్మీర్ నివాదాలు చేస్తుండడము తరుచు పరిపాటి అయిందనీ వారన్నారు.

ఇండియాపట్ల ఎట్టి శత్రుచర్యకూ తలపెట్టవద్దని పాకిస్తాన్‌ని యంతను హెచ్చరిస్తూ భోపాల్ ముస్లిం ప్రముఖులు తమ ప్రకటనలో కాశ్మీర్ సమస్యపట్ల తమ విశ్వాసపాత్రులైన ప్రధాని నెహ్రూ విధానాన్ని భారత ముస్లింలు సమర్థిస్తారని స్పష్టపరిచారు. కాశ్మీర్‌మీద దాడి జరిగితే ఇండియాపై దాడిజరిగినట్లే భారత ముస్లిములు భావించి కాశ్మీర్ రక్షణకు తుదివెత్తుటిచుక్కవరకూ పోరాడగలరని వారు తెలిపారు.

ఆత్మవిశ్వాసనాశకమైన యుద్ధోన్మాద కృత్రిమాలకు దిగుతున్న పాక్ నియంత ధోరణికి లొంగవద్దని వారు ముస్లింలను కూడా హెచ్చరించారు.

మద్రాసు, డిసెం 25

గోవాలోని కాసిల్‌రాక్, కోలెంల మధ్య రైల్వేలింకు గతరాత్రి పూర్తి చేయబడినట్లు దక్షిణ రైల్వే ప్రకటనవల్ల తెలుస్తున్నది. త్వరలో రైళ్ళ రాకపోకలు ప్రారంభమవుతాయి.

మధిరలో ఎన్నికల సభ

మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇరవయవ తేదీన మధిర గ్రామమునకుకూడా వెళ్ళారు.

(వివరాలకై చూడుడు)

శాంతినికేతనం వజ్రోత్సవాలు

ప్రధాని శ్రీ నెహ్రూచే ప్రారంభం

శాంతినికేతన్, డిసెం 28

గడచిన యీపథ్నాలుగేండ్ల కాలములో దేశానికి సంబంధించిన గోవా విముక్తి సంఘటనతప్ప మరేదీ తటస్థించలేదని చెప్పడానికి సంతసిస్తున్నామని ప్రధాని శ్రీ నెహ్రూమొన్న యిక్కడ అన్నారు. గోవా వ్యవహారము భారత దేశానికి ఒక కాన్సర్‌గా వుండి బాధించిందని అది యిప్పుడు తొలగించబడినదని ఆయన పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ మొన్న మధ్యాహ్నము భోల్పూరుకు వచ్చిన తర్వాత స్థానిక కాంగ్రెసు సంఘం చే ఆక్కడ యేర్పాటుచేయబడ్డ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సభకు హాజరైన ప్రముఖులలో శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ కలరు.

ప్రధాని నెహ్రూ తమ ప్రసంగంలో విదేశీ పరిపాలనలో మ్రగ్గుతున్న గోవాను పారతంత్ర్యము నుంచి విముక్తి చేయుటకై భారత ప్రభుత్వం తీసుకొన్న చర్యలను ఆసియా ఆఫ్రికా దేశాలు సమర్థిస్తుంటే మిత్రదేశాలుగా వున్న బ్రిటన్ అమెరికా దేశాలు దీనిని కోపగించుకోవటమే కాక భారత దేశాన్ని యీ చర్యల దృష్ట్యా కపటిగా పేర్కొనటం విచారకరమన్నారు.

భారత దేశం దీనికియిచ్చే జవాబులో యేలాంటి ఆగ్రహానికి స్థానం కల్పించదని ఆయన అంటూ యీ దేశాలు మరోకోణంలో విషయ పరిశీలన చేస్తూ వుండవచ్చునన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాకూర్ 60 యేండ్లవాడు యిక్కడ ప్రారంభించిన శాంతినికేతనం విద్యాలయ వజ్రోత్సవాలను ప్రధాని శ్రీ నెహ్రూ మొన్న ప్రారంభోత్సవం చేశారు శాంతినికేతనం పాఠశాల 1921 లో విశ్వవిద్యాలయంగా రూపొందింది దానిని 1961లో భారత ప్రభుత్వం తన ఆజమాయిషీలోకి తీసుకొన్నది. ఈ సందర్భములో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ 60 యేండ్లవాడు శ్రీ గురుదేవ్ యిక్కడ నాటినవిత్తనం యీనాడు మహావృక్షంగా వృద్ధి అయిందన్నారు. విశ్వభారత ఒక భారత దేశానికే కాక యావత్ప్రపంచానికే ఆణి ముత్యం వంటిదని ఆయన అభివర్ణించారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజానాయుడు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ విశ్వభారతి వజ్రోత్సవాలకు హాజరైన వారిలో కలరు

కాశ్మీర్ జాతీయ మహాసభ ఎన్నికల ఉద్యమం

బక్షీ గులాంమహ్మదుచే ప్రారంభోత్సవం

జమ్మూ, డిసెంబర్ 25

ఇక్కడికి నాల్గు మైళ్ళ దూరంలో గల కాధువాలో కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఎన్నికల ఉద్యమానికి జమ్మూకాశ్మీర్ ప్రధాని బగుక్షీలామ్ మహ్మద్ ప్రారంభోత్సవంచేశారు.

గోవా సమస్య పరిష్కృతమైందిగావున ఇక భారతభూభాగంపై పాకిస్తాన్ చైనాలుజరిపిన దురాక్రమణను తిప్పికొట్టడానికి తగు కృషి జరుగగలదని మన భూభాగాన్ని మనము తిరిగి స్వాధీనంచేసుకోగలమని బక్షీ గులామ్‌మహ్మద్ పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి జాతీయ మహాసభ ఎలా పనిచేస్తున్నది జమ్మూ కాశ్మీర్ ప్రధాని వివరించాడు. అన్ని రంగాలలోను కాశ్మీర్ రాష్ట్ర అభివృద్ధిని సాధిస్తున్నదన్నారు.

తొలుత బక్షీ గులామ్ మహ్మద్ ఇక్కడ సిరామిక్ ఫ్యాక్టరీకి శంకుస్థాపనచేశారు.

11 వ సంయుక్త వారం!

ఇంపైన సంగీతము, ఉత్తమకథావస్తువు

రాజశ్రీ వారి

శభాష్ రాజా

దర్శకుడు - రామకృష్ణ

తా: వాగేశ్వరరావు, కాంతారావు, రేలంగి, రాజసులోచన, దేవిక.

అశోక్ హైదరాబాద్

ఆటలు: 6-15 మరియు 9.30

శ్రీరాజరాజేశ్వరీ పిక్చర్స్ నిడుదల

ప్లవ సం॥ మార్గశిర బ॥ చవితి
వ 12-20 ఆశ్రేష వ 2-28
తె వ 4-0 మొ: 5-48 వరకు
(శాలివాహన శకము: 5-10-1883)
26-12-1961 మంగళవారము

" దానాధ్యయనాతిథి సమ్మానాది విశిష్టగుణ సమగ్రత కలిమిన్ దానవులనియ్యకొంటిని వాని విడిచి గర్వుల గుట వారి విడిచితిన్".

—భారతము (శాంతి

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

26 డిసెంబర్ 1961
మంగళ వారము

ఆంధ్రప్రదేశ్ ఉర్దూ మహాసభలు

—(o)—

ఈవారము మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ ఉర్దూ మహాసభలు హైదరాబాద్ నగరంలో జరిగినవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ తరువాత ప్రథమముగా జరిగిన ఆంధ్రప్రదేశ్ ఉర్దూ మహాసభలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రారంభించినారు. హైదరాబాద్ నగరములో ఉర్దూ మహాసభలు జరుగుట మిక్కిలి ముదావహమైన విషయము. తెలంగాణా ప్రాంత ప్రజలకు ఉర్దూ భాషతోగల సంబంధము చరిత్రాత్మకమైనట్టిదని చెప్పవచ్చును. తెలుగు, ఉర్దూ భాషలు కవలలుగా తెలంగాణా ప్రాంతమున అభివృద్ధి చెందినవి. తెలుగు భాష తరువాత తెలంగాణా ప్రజల గాఢాభిమానమును పొందినది ఉర్దూ భాషయేనని చెప్పవలెను. ఉర్దూభాషలో గొప్ప పాండిత్యమును సంపాదించి, చక్కని రచనలుచేసి ఉర్దూ రచయితలుగా, కవులుగా పేరొందిన తెలుగువారు చాలామంది గలరు. వివిధ భాషలకు కేంద్రమై విలసిల్లుచున్న హైదరాబాదు నగరములో ఉర్దూ మహాసభలు జరుగుట సర్వవిధాల సముచితమైన సంఘటన.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉర్దూ భాషకు లభించుచున్న స్థానమును గురించి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారు తమ ప్రారంభోపన్యాసములో చెప్పిన విషయాలు మిక్కిలి సంతృప్తికరముగా నున్నవి. మన రాష్ట్రములో అల్పసంఖ్యాక వర్గముల వారి ప్రయోజనములను, హక్కులను సంరక్షించుటకు మొదటి నుండియు సముచితమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వము తీసికొను చున్నది. ఉర్దూ భాషను రాష్ట్ర స్థాయిలో రెండవ ప్రాంతీయ భాషగా గుర్తించుట జరిగినది. తెలంగాణా జిల్లాలతో పాటు కడప, కర్నూలు, గుంటూరు జిల్లాలయందలి జిల్లా పరిషత్తులు, పంచాయత్‌సమితులయందు ఉర్దూభాషకు తగిన అధికార స్థానమును కలిగించుచు అవసరమైన చర్యలను తీసుకొన్నట్లు ముఖ్యమంత్రిగారు తమ ప్రసంగములో ప్రకటించినారు. ఉద్యోగాలయందు, ప్రమోషనులయందు ఉర్దూభాషకు యెట్టి విచక్షణ లేకుండా తెలుగు భాషతో సమానమైన స్థానమును యిచ్చుట కూడా జరిగినది. అల్పసంఖ్యాక భాషా వర్గాల కమిషనర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉర్దూ మరియు తదితర అల్పసంఖ్యాక భాషా వర్గాలవారి అభివృద్ధికి, వారి ప్రయోజనాల రక్షణకు జరుగుచున్న కృషిని ప్రశంసించి యున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున ఉర్దూ భాషాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వము చేయుచున్న కృషిని యీ సందర్భమున అభినందించవలసియున్నది.

భాషయొక్క అభివృద్ధికి యెటువంటి కృత్రిమమైన అడ్డుగోడలును ప్రతిబంధకముగా నుండజాలవని చెప్పవచ్చును. గడచిన సంవత్సరాల యందు ఉర్దూ భాష పొందిన తీరును గమనించినచో భాషాభివృద్ధికి మతముతో సంబంధము యేమాత్రమును లేదను విషయము స్పష్టము కాగలదు. ఉర్దూభాష ఇస్లాం మతము వారికే పరిమితమయినదను అభిప్రాయము సరియైనది కాదు. మతముతో భాషను ముడిపెట్టుట సమంజసము కాజాలదు. అంతే గాక భాషాభివృద్ధికే అది ప్రతిబంధకముగ పరిణమించగలదని చెప్పవలెను. కొందరు ఉర్దూ భాషకు రాజకీయ స్వరూపమునిచ్చి ఎన్నికల సమస్యగా చేయుటకు ప్రయత్నించుచున్న సూచనలు కూడా వున్నట్లు తెలియుచున్నది. ఇట్టి ప్రయత్నములు జరుగుట శోచనీయము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున ఉర్దూభాషకానీ, ఉర్దూ భాషను మాట్లాడు అల్పసంఖ్యాక వర్గము కాని ఒక సమస్యగా తయారు కావలసిన అవసరము యెంతమాత్రమును లేదు. రాజకీయ ప్రయోజనాల కొరకు పవిత్రమైన భాషను బలి చేయుటకు జరుగు ప్రయత్నాలను విశేషించి, ఉర్దూ భాషా సంస్థలు తగిన సమయములో నివారించుట శ్రేయస్కరము కాగలదు. ఉర్దూ మహాసభల నిర్వాహకులు యీ ప్రమాదకర శక్తులను గమనించి సముచితమైన పద్ధతులలో ఉర్దూ భాషాభివృద్ధికి పాటు పడగలరని ఆశించుచున్నాము. మతశక్తులు, మరియు ప్రత్యేక రాజకీయ శక్తులు ఉర్దూ భాషను తమ స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగము చేయగల ప్రమాదమును అంజుమన్ తరక్కి ఉర్దూ వంటి భాషా సంస్థలు యీ తరుణమున, ప్రత్యేకముగా సాధారణ యెన్నికల కనుజూపు మేరలో కనుపించుచున్న యీ సందర్భమున గమనించి, జాగ్రత్త వహించి తగుచర్యలను దీసికొనగలవని విశ్వసించుచున్నాము.

—

పొట్నాకు జనవరి 4 న నెహ్రూరాక

పాట్నా, డిసెంబర్ 25

జనవరి 4 వ తేదీన భారత జాతీయ కాంగ్రెస్ 67వ మహానభలో పాల్గొనడానికి ప్రధాని నెహ్రూ ఇక్కడికి వస్తున్నారు. ఇక్కడవీరు 6 రోజులుండి బిహార్ లో కాంగ్రెస్ ఎన్నికల ఉద్యమాన్ని ప్రారంభిస్తారు.

—...

హిందీ ఆంధ్రప్రదేశ్ పత్రిక ప్రచురణ

హైద్రాబాదు, డిసెంబరు 25

సమాచార, పౌరసంబంధములశాఖ ప్రస్తుతం మూడు భాషలలో (ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ) ప్రచురిస్తున్న ఆంధ్రప్రదేశ్ మాసపత్రికను 1962 జనవరి నుండి హిందీలో కూడా ప్రచురించడానికి నిశ్చయించింది. దీని సంవత్సరం చందా రూ. 8 లు మాత్రమే. హిందీ భాషాభిమానులు అత్యధిక సంఖ్యతో ఈపత్రిక చందాదారులుగా చేరాలని విజ్ఞప్తి ఏజన్సీ షరతుల వివరాలను హైద్రాబాదులోని సమాచార పౌర సంబంధములశాఖ నుండి తెలుసుకోవచ్చు.

సంస్కృతంద్వారా ఆధ్యాత్మిక భౌతిక సమానత్వం

సాధించవచ్చునని విక్రం యూనివర్సిటీ స్నాతకోత్సవ సభలో సర్ సి. పి. ఉద్ఘాటన

ఉజ్జయిని, డిసెం 25

సంస్కృత భాషను పునరుద్ధరించి దానిని దేశవ్యాప్తం చేయవలసిన అవసరమెంతైనా వున్నదని అణుయుగములో ఆధ్యాత్మిక భౌతిక వాదాల మధ్య సమానత్వాన్ని సాధించుటకై యీ భాషా పరిచయం యెంతో దోహదం చేస్తుందని డా॥ సి. పి. రామస్వామయ్యర్ మొన్న యిక్కడ విక్రమంయూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

జాతీయైక్యతను జరిగే సమీకృత కృషికి సంస్కృతభాషాభ్యాసం ఎక్కువ దోహదం చేస్తుందని తాము విశ్వసిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

విక్రమం యూనివర్సిటీ ఛాన్సులర్ గా వున్న గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ యూనివర్సిటీ విద్యార్థులకు డిగ్రీలు, డిప్లొమాలు బహూకరించారు.

.....

ప్రాగా సంస్థ విస్తరణ

కొత్త యంత్రాగార భవనాలకు శంకు స్థాపన

హైద్రాబాదు, డిసెం 25

ప్రాగా యంత్రపరికరాల విస్తృత పథకం దృష్ట్యా రూ. 16లక్షలఖర్చుతో యేర్పాటు చేయనున్న కొత్తయంత్రాగారభవనాలకు ఇటీవలకవాడీగూడాలోని సంస్థ ఆవరణలో శంకుస్థాపన జరిగింది.

డ్రిల్ చక్‌లు, లేత్ చక్‌లు, గ్రైండర్లు యిత్యాదులు తయారు చేయుటకై యీసంస్థ 3 బిటిఎస్ వాణిజ్య సంస్థలతో చేసుకొన్న ఒప్పందాల విషయం పాఠకులకు తెలిసినదే. ఈ కొత్త భవనాలు పూర్తి అయి నూతనయంత్రాలు వని ప్రారంభించటంతో ఫ్యాక్టరీఉత్పత్తి యిప్పుడున్న 60లక్షల శాతము నుంచి 180 లక్షలకు పెరిగే అవకాశ మున్నదని తెలుస్తున్నది.

2 1/2నుంచి 3 కోట్ల వ్యయముతో యీపరిశ్రమ ఒక భారీ విస్తరణ పథకాన్ని కూడ అమలుపరచాలని ప్రాగా సంస్థ సంకల్పించింది.

పరిశ్రమ విస్తరణ పథకాలను అమలుపరుస్తున్న యీ తరుణంలోనే సంస్థ యజమానులు సిబ్బందిమధ్య సమన్వయం సాధించుటకై వారుభయులు ఒక ఒప్పందానికి వచ్చారు. దీని ప్రకారము సంస్థలో ప్రతికార్మికుడు ఉత్పత్తి అధికం చేయడానికి కృషిచేయడానికై యజమానులు అనువైన వాతావరణాన్ని సృష్టించటం జరుగుతుంది.

ఈ ఒడంబడికక్రింద ప్రతికార్మికుడు తన ఉత్పత్తిలో కనీసం70శాతంపరకై పెంపుచేయుటకు వానికి శిక్షణ యివ్వబడుతుంది ఈ లక్ష్యాన్ని సాధించిన కార్మికులకు యెక్కువ జీతాలు, ప్రోత్సాహసూచకంగా మంచి ప్రతిఫలాలుమొదలైనవి యివ్వబడతాయి. సంస్థ లాభాలలో సిబ్బందికి వాటా యివ్వనుద్దేశించిన పథకాన్ని కూడ రూపొందించుటకు సంస్థ పాలకవర్గం యోచిస్తున్నది.

ప్రాగా సంస్థలో నిపుణులు నిపుణులుకానివారు మొత్తం 17 వందల మంది పనిచేస్తున్నారు. విస్తృత పథకాలు అమలులోకి రాగానే వీరిసంఖ్య రెట్టింపు అవుతుందని అంచనా వేయబడుచున్నది.

(ఎ ఎన్.ఎస్)

—

ప్రభుత్వ ప్రచార కార్యకలాపాలు

హైద్రాబాద్, డిసెంబరు 25

గత అక్టోబరు నెలలో సమాచార, పౌరసంబంధాలశాఖ, 81 బహిరంగ సభలు, 108 ఫిల్ము ప్రదర్శనలు, 81 సంగీత నాటక ప్రదర్శనాలను, జిల్లా పౌరసంబంధాధికారులు 13 ప్రదర్శనలను యేర్పాటు చేశారు. దాదాపు 200, 450 మంది యీ కార్యక్రమాలకు హాజరు అయ్యారు.

—...

భారతదేశంలో సిరియా రాయబారి నియామకం

న్యూఢిల్లీ, డిసెం 25

డాక్టర్ అదిబ్ దాసుధీ భారతదేశములో సిరియా రాయబారిగా నియమితులయ్యారు.

ఈయన 1920లో డెమాస్కస్‌లో జన్మించారు. డెమాస్కస్ విశ్వవిద్యాలయి పట్టభద్రులై అటుతర్వాత పారిస్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రములో డాక్టరేటు పొందారు.

—

జనసంఘంలో డా॥ రఘువీర చేరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 25

మాజీ కాంగ్రెసు ఎం.పి. శ్రీ రఘువీర భారతీయ జనసంఘంలో చేరారు. డా॥ రఘువీర చైనాపట్ల భారత విధానంతో ఏకీభవించక ఇటీవలగా కాంగ్రెసునుండి వైదొలగవలసి వచ్చింది.

ప్రపంచం శాంతియుతంగా మనగలుగాలి

లేనిచో పరిపాలకులను చరిత్ర మన్నించదని పోప్ జాన్ హెచ్చరిక

వాటికన్‌సిటీ, డిసెం 25

ప్రపంచ మానవాళికిగలయుద్ధభీతిని నిర్మూలించుటకు ప్రపంచ పరిపాలకులు కృషిచేయకపోతే చరిత్ర ఇచ్చే తీర్పు వారికి తీవ్రవ్యతిరేకంగా ఉండగలదని పోప్ జాన్ గతరాత్రి తెలిపారు. శాంతిమార్గంవారికిగోచరించాలని ఆశించారు.

క్రిస్టమస్ రాత్రి చేసిన ప్రసంగంలో వీరుశాంతిప్రవక్తభూమిపై అవతరించిన దినం యీరోజని స్వేచ్ఛాయుత ముచ్చ విశ్వాసపాత్రమైన సంప్రదింపుల ద్వారా అందరి న్యాయమైనహక్కుల గుర్తించి పరస్పరం గౌరవించుకోవాలని సూచించారు.

.....

జబల్‌పూర్‌లో 16 గురి అరెస్టు

జబల్‌పూర్, డిసెం 25

ఖాన్ తాలియా మహల్లాలో ఒక బాలికను చెరచడానికి ప్రయత్నము జరిగిందన్న సమాచారంపై ప్రజాశాంతికి భంగం కలిగేసూచనలు కాన్పించినందువల్ల పోలీసులు గతరాత్రి ఇక్కడ 16 మందిని తమ ఆదుపులోనికి తీసుకున్నారు.

—

కాంగో కేంద్రప్రభుత్వం ఇచ్చే సైన్యం

స్వీకరిస్తున్నంత మాత్రాన సమితి విధానంలో మార్పులేదని స్పష్టీకరణ

న్యూయార్కు, డిసెం 25

కాంగో కేంద్ర ప్రభుత్వం సమితి కాంగోలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి తోడుగా వెయ్యిమంది కాంగో సైనికుల పంపడలవగా ఐక్యరాజ్య సమితి అంగీకరించడం భద్రతామండలి తీర్మానానికి అనుగుణంగానే కాని సమితి కాంగో విధానంలోఎట్టిమార్పు లేదని స్పష్టపరచబడింది. మునుపు గూడా కాంగో కేంద్ర ప్రభుత్వము సైన్యాన్ని ఇస్తానన్నదికాని అప్పుడు సమితి మరియు కాంగో ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో సైన్యము నిర్వహింపబడాలన్నందున ఆ ప్రతిపాదన అంగీకరించబడలేదు.

—...

విద్యుచ్ఛక్తి శాఖచే వర్కుచార్జిడ్ సిబ్బంది తొలగింపు విరమణ

హైద్రాబాదు, డిసెం 25

విద్యుచ్ఛక్తి శాఖ వర్కు చార్జిడ్ సిబ్బందిని తొలగించే కార్యక్రమాన్ని విరమించుకొన్నది. ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాథరావు ఈ సందర్భంలో చేసిన ఒక ప్రతికా ప్రకటనలో వర్కు చార్జిడ్ సిబ్బంది తొలగింపు కార్యక్రమం విరమించవలసిందని ఆంధ్రా నేషనల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ విద్యుచ్ఛక్తి అధికారులను అభ్యర్థించిన మీదట యీ చర్య తీసుకోబడిందని పేర్కొన్నారు.

—

హైదరాబాదు జిల్లా క్రీడోత్సవాలు

హైదరాబాదు, డిసెం 25

హైదరాబాదుజిల్లా క్రీడోత్సవాలు వచ్చేనెల 8, 4, 5 తేదీలలో యిక్కడ నిర్వహించబడతాయి. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ హైస్కూలు విద్యార్థి జట్లు పాల్గొంటాయి. క్రీడోత్సవాలకు జిల్లాపరిషత్తు అధ్యక్షులు డా॥ యం. ఎన్. లక్ష్మీనరసయ్య యీనెల 3న ప్రారంభిస్తారు. బహుమతి ప్రదాన సభ పోటీల ఆఖరు రోజున (యీ నెల 5 న) జరుగుతుంది. ఈ పోటీల నిర్వాహక సంఘానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. వాసుదేవరావు అధ్యక్షులు.

—

డాక్టర్ భూపేంద్రనాథ దత్తా మరణం

కలకత్తా, డిసెం 25

స్వామివివేకానంద సోదరుడు ప్రఖ్యాత విప్లవనాయకుడగు డాక్టర్ భూపేంద్రనాథదత్తా నేటి వేకువఝామున కలకత్తాలోనితమ స్వగృహంలో మరణించారు. వీరివయస్సు 82సంవత్సరాలు.

స్మృత్యంజలి:

పండిత మదన మోహన

మాలవ్యా

ఈ సంవత్సరము చాలా అసాధారణమైనది. ఈ సంవత్సరమే ప్రసిద్ధ జాతీయ నాయకుడు పండిత మోతీలాల్ నెహ్రూయొక్క ప్రసిద్ధ కవియైన రవీంద్రునియొక్క శత జన్మదినోత్సవములు జరుపుకొనియుంటిమి. ఇదే సంవత్సరము మరియొక జాతీయ నాయకుడు విద్యావేత్తఅయిన మహావ్యక్తియొక్క శత జన్మదినోత్సవము వచ్చుట ముదావహమైన విషయం. ఆయన పండిత మదన మోహన మాలవ్యా. మాలవ్యా పండితుడు స్వాతంత్ర్యము వచ్చుటకు ఒక సంవత్సరము లోపునకే మరణించెను. స్వతంత్రభారతావనిని తన కండ్లతో చూడవలెనని ఆయన కోరిక కొద్దిలో తప్పిపోయినది. కాని ఆయన శత జన్మదినోత్సవము భారతదేశమందలి పోర్చుగీసు వలసలకు స్వాతంత్ర్యము సిద్ధించిన శుభసమయములో వచ్చుట ఆనందకరమైన విషయము.

పండిత మదనమోహన మాలవ్యా 1861 సంవత్సరము డిసెంబరు 25 వ తేదీన జన్మించెను. ఆయన వంశీయులు మిగుల విద్యావంతులయిన మాల్వా ప్రాంతపు బ్రాహ్మణులు. అయితే వారు అలహాబాదు వచ్చి స్థిరపడిరి. ఈయన తండ్రి పండిత బ్రజ్‌నాథ్ గొప్ప పండితుడు. అయితే ఆ కుటుంబమును సరస్వతి అనుగ్రహించినంతగా లక్ష్మి కరుణించలేదు. చిన్నతనములో మాలవ్యా పండితుని విద్యాభ్యాసము సంస్కృత పాఠశాలలో ప్రారంభమయ్యెను. ఆ పిమ్మట ఆయన ఆంగ్లవిద్య బోధించు పాఠశాలలో చేరెను. అలహాబాదుజిల్లా పాఠశాలనుండి ఎన్‌ట్రెన్స్ పరీక్షలో నుత్తీర్ణుడై మూర్ సెంట్రల్ కళాశాలలో చేరెను. పూవుపుట్టగనే పరిమళించినట్లు, విద్యార్థిగా ఉండగనే ప్రజా సమస్యల యందు ఆసక్తి చూపుచుండెను. 1834 లో బి. ఎ పట్టము తీసికొని ఒక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా జీవితము ప్రారంభించెను. ఆ పిమ్మట రాజారాంపాల్ సింగ్ అను శ్రీమంతుని యాజమాన్యము క్రింద వెలువడుచున్న హిందూస్థాన్ అను పత్రికలో సంపాదకుడుగా కుదిరి ఆ పత్రికను సమర్థతతో నిర్వహించెను.

ఆయన మిత్రులు ఆయనను వ్యాయశాస్త్రము చదువుమని ప్రోత్సహించిరి. ఆయన 1891వ సంవత్సరంలో న్యాయశాస్త్రపట్టంతీసుకొని హైకోర్టులో న్యాయవాదిగా చేరెను. అయితే ఆయన కేవలము న్యాయవాదిగా మాత్రము పైకి వచ్చుటతో తృప్తిపడక ప్రజా జీవితములో ఎక్కువగా పాల్గొనజొచ్చెను. స్థానిక పురపాలక సంఘమునకు ఉపాధ్యక్షుడయ్యెను. తన ఉద్యోగ కాలములో ప్లేగు వ్యాధి వ్యాప్తిని అరికట్టుటకు తీవ్రకృషిచేసెను. 19.2 లో ఈయనను స్థానిక శాసన సభకు సభ్యుడుగా ఎన్నుకొనిరి. 1910 లో ఈయన సామ్రాజ్య శాసనసభకు ఎన్నుకొనబడెను. ఈ ఉభయ సభలలోనుకూడ, ఆయన మిగుల దేశభక్తితోను, సామర్థ్యముతోను పనిచేసి ఎల్లరి గౌరవమును చూరగొనెను. కాంగ్రెసుసంస్థ యొక్క చరిత్రలో పండిత మదన మోహన మాలవ్యా మహత్తరమైన పాత్రను నిర్వహించెను. 1886 సంవత్సరములో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ సమావేశమునకు మొట్టమొదటిసారి ఆయన హాజరయ్యెను. శాసన సభలను సంస్కరించుట మొదలగు విషయములపై ఆయన చేసిన తొలి ప్రసంగములు అనేకమందిని ఆకర్షించెను. 1909లో ఈయన నలుబదివేడో ఏట లాహోర్ కాంగ్రెసు సమావేశమునకు మొదటిసారి అధ్యక్షుడయ్యెను. 1918 లోను, 1933 లోను మరల ఆ పదవి ఆయనను వరించినది. స్వాతంత్ర్య పోరాటములో ఆయన ఉజ్వలమైనపాత్ర నిర్వహించి కారాగారవాసమునకు కూడా జంకలేదు. రౌలెట్ చట్టమునకు అసమ్మతి సూచకముగా తన యొక్క సామ్రాజ్య శాసనసభా సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చెను.

విద్యారంగంలోకూడా మాలవ్యా పండితుడు నిర్వహించినపాత్ర ఉజ్వలమైనది. రవీంద్రుని పేరు చెప్పగానే మనకు శాంతినికేతనము గుర్తుకువచ్చునట్లు మాలవ్యాజీ పేరు చెప్పగనే మనకు కాశీ విశ్వవిద్యాలయం గుర్తుకు వచ్చును. ఆయన ఆ సంస్థను ప్రారంభించు ప్రయత్నములోనున్నప్పుడు అనేకమంది స్నేహితులు ఈయన ప్రయత్నము నెగ్గునాయని సందేహించిరి కాని మాలవ్యాజీ అకుంఠిత దీక్షతో కృషిచేసెను. ఆ విశ్వ విద్యాలయమునకు ధనముకొరకై ఆయన ఎక్కని గడపలేదు. ఆయన యాచించని వ్యక్తి లేడు. ప్రజలకు ఆయనయందుగల గౌరవ విశ్వాసముల వల్ల లక్షలకు లక్షలు వసూలయ్యెను. విశ్వ విద్యాలయములో శాస్త్రమునకు సాంకేతిక విద్యలకుకూడ చక్కని అవకాశము కలుగజేయబడెను.

మాలవ్యాజీ గొప్ప నాయకుడు. విద్యావేత్తయు మాత్రమే కాదు, గొప్ప వ్యక్తికూడ. ఆయన సనాతనుడు, ప్రాచీన హిందూ సంస్కృతి యెడల అభిమాని. అయితే దేశముకొరకై రౌండుటేబుల్ సమావేశముకొరకు హాజరగుటకు లండను వెళ్లుటకు సందేహించలేదు. అట్లే ఆయన హరిజనాభ్యుదయమును, స్త్రీ విద్యను మనసారా అభిమానించెను. రాజకీయములలో ఎందరితో ఎన్ని అభిప్రాయ భేదములున్నను, వ్యక్తిగతముగా ఎవ్వరినీ ద్వేషించు అలవాటు ఆయనకులేదు. సుదీర్ఘములైన ఉపన్యాసములకు ఆయన పెట్టింది పేరు.

మాలవ్యాజీ దయామయుడు. ఒకవృద్ధ స్త్రీతనకుమారుడునిర్బంధింపబడినందున ఈయన సహాయము కోరుటకు వచ్చెను. అప్పటికి ఆయన భోజనమునకు లేవబోవుచుండెను. ఆమె వచ్చిన సంగతి విని వెంటనే లోనికి రప్పించి ఆమె విషాద గాథను వినెను. అది వినుచుండగనే ఆయన కండ్లనుబడి నీరుగార నారంభించెను వెంటనే ఆయన ఆమెకు తనచేతనైన సహాయముచేసి పంపించెను.

1946 వ సంవత్సరము నవంబరు 12వ తేదీన ఈ మహానీయుడు మృతినొందెను. ఆయన మృత జీవియని గాంధీమహాత్ముడు వాకొనెను నవభారత నిర్మాణములో ఈయనకు ప్రముఖ స్థానము కలదు.

(డిసెంబర్ 25 నుండి వారము రోజులమేటు పండిత మాలవ్యా శత జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుపబడుతున్న సందర్భంగా -సం॥)

శ్రీ ఆర్. రాధ.

తృతీయ ప్రణాళికా కాలంలో ఇళ్లసర్వే

భవన నిర్మాణ సామగ్రుల పరిశ్రమాభివృద్ధికి సిఫార్సులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25

తృతీయ ప్రణాళిక ఆఖరుఅయ్యేలోగా, దేశంలో యిళ్ళ సర్వే జరగాలనీ 1961 జనాభాలెక్కల సేకరణ సందర్భములో సేకరించిన ఇళ్ళ సమాచారాన్ని వర్గీకరించే కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం యివ్వాలనీ జాతీయభవన నిర్మాణ సమితి సిఫార్సు చేసింది.

ఇక్కడ జరిగిన యీ సమితిసాల్గవ సమావేశంఆఖరయింది.

ఈ సమావేశాన్ని యీ నెల 18 వ తేదీన కేంద్ర, నిర్మాణ గృహనిర్మాణ సరఫరాశాఖ మంత్రి, డాక్టర్ కె. వాడ గోపాలరెడ్డి ప్రారంభించారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో కేంద్ర నిర్మాణ, గృహనిర్మాణ సరఫరా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ టి. శివశంకర్, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులూ, ప్రతినిధులూ, భవననిర్మాణ ప్రవీణులు వున్నారు.

జాతీయ నమూనా సర్వేడైరెక్టరు కార్యాలయం తృతీయ ప్రణాళికా పథకాలలో భాగంగా యిళ్ళసర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలని సిఫార్సు చేసింది.

1965-66లో దేశంలో "ఇళ్ళసమాచార సేకరణ" కార్యక్రమంనిర్వహించేందుకు కేంద్రనిర్మాణ,గృహనిర్మాణ సరఫరా మంత్రిత్వశాఖ శాలూకు జాతీయ భవననిర్మాణ వ్యవస్థ భారత రిజిస్ట్రారుజనరల్ తోసంప్రదించిఒకపథకం రూపొందించాలని కూడాసిఫార్సు చేయబడింది.

ఇళ్ళ నిర్మాణాల వివరాలు సేకరించేందుకుగాను రాష్ట్రస్థాయిలో వీలయినంత త్వరలో గృహనిర్మాణవిభాగాలు ఏర్పరచాలని ఈ సమితిసిఫార్సు చేసింది.

చవుక కొత్తరకం గృహ నిర్మాణ సాధన సామగ్రుల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు సంబంధించి కూడా యీ సమితి చాలా సిఫార్సులు చేసింది.

గతపది సంవత్సరాలలోను భవన నిర్మాణ సాధన సామగ్రుల ధరలు చాలా హెచ్చాయనీ, ధరల పెరుగుదల నివారణ చర్యలను సూచించేందుకుగాను అవసరమైన సమాచారం సేకరించవలసిందని ఈసమితి జాతీయ భవననిర్మాణ వ్యవస్థను కోరింది.

ప్రతిరాష్ట్రమూ తమపూర్తికోటా, ఓవర్ విర్లనూ, సాంకేతిక సహాయకులనూ పంపటం ద్వారా యిప్పుడు దేశంలోవున్న ఆరు గ్రామీణ గృహ నిర్మాణ పరిశోధన, శిక్షణ, విస్తరణ కేంద్రాలలోగల శిక్షణ సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవలసిందనీ యీ సమితికి రాష్ట్రప్రభుత్వాలను కోరింది.

ఈ సమితి సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తుంది.

—

కెన్నెడీ-ఫ్రోండిజి సమావేశం

పామ్‌బీచ్ (ఫ్లోరిడా) డిసెం 25

ప్రెసిడెంట్ కెన్నెడీ అర్జెంటైనా అధ్యక్షుడు ఫ్రోండిజి ఇక్కడ సమావేశమై క్యూబా సమస్యను చర్చించారు. ఇంకాపీరు అర్జెంటైనా యునైటెడ్ స్టేట్సు ఆర్థిక సమస్యలపైగా సంప్రదింపులు జరిపారు.

రష్యాకు క్రొత్తరాజ్యాంగం

ప్రధాని క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, డిసెం 25

సోవియట్ యూనియన్ ప్రస్తుతం సాధించిన అభివృద్ధికి కమ్యూనిస్టుపార్టీ భవిష్యత్ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని క్రొత

భారతీయులపై పోర్చుగల్ చర్య తీసుకుంటే-

మననిర్బంధంలో మాత్రం పోర్చుగీసువారు లేరా అని శ్రీమతి లక్ష్మీమీనన్

పూనా, డిసెంబర్ 25

పోర్చుగీసు పాలనలోని వలసల్లో గల భారతీయుల్ని నిర్బంధించి వారి ఆస్తుల్ని స్వాధీనంచేసుకోడమే జరిగితే గోవాలో నిర్బంధింపబడిన పోర్చుగీసు సైనికుల్ని పోర్చుగల్‌కు అప్పగించాలనే అభిప్రాయంపై భారత ప్రభుత్వం పునరాలోచించుకోవలసి ఉంటుందని భారత డిప్యూటీ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ ఇక్కడ ఒక సమావేశములో అన్నారు.

పోర్చుగల్ ప్రభుత్వం ఏమిచేయదలిచిందీ తెలుపుతుండవలసిందిగా మన రాయబార కార్యాలయాల్ని ఆదేశించామని ఆమె అన్నారు.

...—

శాంతి నికేతనంలో మదన మోహన మాలవ్యా జయంతి

మాలవ్యాగొప్పమహితాత్ముడని ప్రధాని నెహ్రూ భక్త్యంజలి

శాంతినికేతన్, డిసెం 25

నేటి ఉదయం ప్రధాని నెహ్రూ అధ్వర్యంలో పండిత మదన మోహన మాలవ్యా శతాబ్ది జయంత్యుత్సవం ఇక్కడ జరిగింది.

పండిత మాలవ్యాకు జోహార్లర్పిస్తూ దేశ స్వాతంత్ర్యానికి పూర్వం మన దేశపు కీర్తిప్రతిష్ఠ లినుమడింపచేసిన మహావ్యక్తి అని శ్రీ నెహ్రూ అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నాయకులగు దాదాభాయి నౌరోజీ తదితరులంటే తమకు మహా ఇష్టమని ఆకాలం మితవాదుల కాలముగా భావింపబడినా అప్పటి పరిస్థితులలో మన జాతీయ నాయకులు దేశాన్ని సచైతన్యంగా విప్లవపూరితముగా చేసినది వారేనని అన్నారు ప్రధాని నెహ్రూ. విద్యా రంగంలో మదన మోహన మాలవ్యా గొప్ప సేవ చేశాడని బనారస్ హిందూవిశ్వవిద్యాలయం ప్రబలమైన వారి స్మృతి చిహ్నమని శ్రీ నెహ్రూ వర్ణించారు.



రు. 6 కే రిస్టువాచి! 15 జ్యూయల్సు రిసు వాచీలు 5 సం॥ పూచీ గలవి- చెయిన్ పద్ధతిన రు. 6/-లకే వస్తుంది. పోస్టేజి అదనం. ఇంగ్లీషులో పెద్ద అక్షరాల్లో మీ అడ్రసు వ్రాయండి:

SWISS WATCH Suppliers, (G. P.) Faridabad, (Punjab.)

2 వ వారము
వీనస్ పిక్చర్స్
పెళ్ళికానుక
(తెలుగు)

తా: నాగేశ్వరరావు, రేలంగి, బి.సరోజాదేవి, గుమ్మడి, జగ్గయ్య.
రాజేశ్వర్- నికింద్రాబాద్
ఆటలు: 6.00, 9.30.
—నవయుగ విడుదల.

6 వ ఆఖరు వారము
రఘురామ్ ఫిల్మ్సు:
తండ్రులు - కొడుకులు
తా: కృష్ణకుమారి, శాంతారావు, పద్మనాభన్, గుమ్మడి, చలం, ప్రభాకరరెడ్డి (హైద్రాబాద్), నూతన నట "శారద"
దీపక్- హైద్రాబాద్ ఆటలు: 6.15 మరియు 9.30.
మరియు భారత్- కరీంనగర్ శ్రీప్రభాత్- నిజామాబాద్
—వాణి ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

10 వ సంయుక్త వారం!
వినోదమయ చిత్రం
హైదరాబాద్ మూవీస్ వారి
పెళ్ళికానిపిల్లలు
దర్శకత్వం: సి.యస్ రావు
సాగర్- హైద్రాబాద్ చిత్రా- నికింద్రాబాద్
ఆటలు: 2.30, 6.00, 9.30. ఆటలు: 6.00, 9.30
మరియు రాధాకృష్ణ— మహబూబ్‌నగర్
—రామకృష్ణా పిక్చర్సు విడుదల.

హైద్రాబాదు-ఎ

బుధవారం డిసెంబర్ 27

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 సుప్రభాత్, అం డా ళ్ తిరుప్పావై, 6.35 భక్తిగీతాలు, 6.55 కార్యక్రమ వివరణ, 7.00 తె-వా, 7.15 సంగీత శిక్షణ, 7.30 టి.జి.ఎస్, వీరరాఘవాచారి, 8.00 అం-వా, 8.15 హిం-వా, 8.30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8.45 ప్రసార సమాప్తి.

మ॥ 11.40 ఉన్నత పాఠశాలలకు 12.10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండిరిలే), 1.00 మహిళా సమాజం, 1.30 తుమ్రీ, 1.50 తె-వా 2.00 హైద్రాబాదు బివలె, 2.10 ఉ-వా, 2.20 హైద్రాబాదు బి వలె, 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7.00 తె-వా, 7.15 విజ్ఞాన్ కీ ప్రగతి ప్రసంగం (హిందీ) కె. ఆర్. సక్సెనా, 7.30 సంగీతోత్సవము (మద్రాస్ నుండి రిలే), 9.00 అం-వా, 9.15 ఉ-వా, 9.30 ఢిల్లీనుండి రిలే, 10.00 హైద్రాబాదు బి వ లె, 11.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6.30 హైద్రాబాద్ ఎ వలె, 7.45 ప్రసార సమాప్తి.

8.00 హైదరాబాద్ ఎ వలె, 8.45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11.40 హైద్రాబాద్ ఎ వలె, 12.10 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 12.30 హైద్రాబాద్ ఎ వలె, 2.00 టి.జి.ఎస్, వీరరాఘవాచారి, 2.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 6.15 గ్రామస్థుల కార్యక్రమము, 7.00 తె-వా, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 హైదరాబాద్ ఎ వలె, 9.15 సంగీత పాటకచేలుతోటమాలి 9.30 సంగీతోత్సవము (మద్రాస్ నుండి రిలే), 11.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.30 కు భో ద యం, 6.35, భక్తిరంజని, 6.55 ప్రసార తరంగిణి, 7.00 తె-వా, 7.15 సంగీత శిక్షణ, 7.30 హైద్రాబాద్ వలె, 8.00 అం-వా, 8.15 హిం-వా, 8.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మ॥ 11.30 రాష్ట్రగానము, 11.40 ఉన్నత పాఠశాలలకు, 12.10 లలిత సంగీతం: 12.30 కార్మికులకార్యక్రమం, 1.00 మహిళా సమాజం (హైద్రాబాద్ నుండి రిలే), 1.30 ఎం. ఎం.ఎస్. రామారావు, 1.50 తె.వా, 2.00 ప్రసార సమాప్తి,

సా॥ 6.00 స్థానికప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 గ్రామస్థుల కార్యక్రమము, 7.00 తె-వా, 7.15 గ్రామస్థుల కార్యక్రమము, 7.30 సంగీతోత్సవము (మద్రాస్ నుండి రిలే), 9.00 అం-వా, 9.15 లలిత సంగీతం, 9.30 ఢిల్లీనుంచిరిలే, 1.00 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే), 11.00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

గ్రామ వార్తలు

నల్లగొండ ఉపాధ్యాయ పరిషత్ కార్యవర్గం

నల్లగొండ, డిసెం 25

నల్లగొండ మల్టిపర్పస్ హైస్కూలులో యీ నెల 17న రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము, నల్లగొండ పరిషత్తు కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశమున సమితి శాఖలకు చెందిన 120 కౌన్సిలర్లు పాల్గొనిరి. శ్రీ టి. కె. వి. రంగాచార్యులు పరిషత్తు ఎన్నికలను నిర్వహించిరి. పరిషత్తుశాఖ అధ్యక్షులుగా శ్రీ కె. రాఘవ రెడ్డి (ఉన్నత పాఠశాల సూర్యాపేట ప్రధానోపాధ్యాయులు). శ్రీ బలరాం రావు (మాధ్యమిక పాఠశాల నల్లగొండ ప్రధానోపాధ్యాయులు) ఉపాధ్యక్షులుగను, శ్రీ ఎ. హనుమంతరెడ్డి (భువనగిరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు) ఉపాధ్యక్షులుగను, కార్యదర్శిగా శ్రీయస్.నర్సింగరావు (మాధ్యమిక పాఠశాల నల్లగొండ ఉపాధ్యాయులు), సంయుక్త కార్యదర్శులుగా శ్రీ బి. రంగారెడ్డి (గుడిబండ ప్రధానోపాధ్యాయుడు), శ్రీకిష్టయ్య (మల్టిపర్పస్ హైస్కూలు సూర్యాపేటఉపాధ్యాయులు), కోశాధికారిగా శ్రీ లూర్థయ్య (మల్టిపర్పస్ హైస్కూల్ నల్లగొండ)గారలు ఏకగ్రీవంగా ఎన్నికైరి

సాయంత్రము 5 గంటలకు జరిగిన సర్వసభ్య సమావేశమునకు సుమారు 600 లకు పైగా ఉపాధ్యాయులు హాజరైనారు. పరిషత్తు కార్యదర్శి శ్రీ యస్. నర్సింగరావు వార్షిక నివేదికను వినిపించిరి. ఈ సమావేశమున శ్రీ పి. పి. రంగాచార్యులు యమ్.యల్.సి. గారలు, శ్రీ సి. రామయ్య ఉపాధ్యాయ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి, శ్రీ మల్లీరు హుస్సేన్ కేంద్ర సంఘ కార్యవర్గ సభ్యులు, శ్రీ రామచంద్రసింగ్ ఉపాధ్యాయ కేంద్ర సంఘ అధ్యక్షులు ఉపన్యసించిరి. ఈ సమావేశమున ప్రభుత్వ వేతనములో కరువు భత్యము విలీనీకరణం చేయునప్పుడు ఉపాధ్యాయులకు గావించిన అన్యాయము గురించి ఉపాధ్యాయులు తీవ్రఆందోళనవ్యక్తం చేసిరి. నూతన స్కేళ్ళను ఉపాధ్యాయులు ఎవరు అప్పుచేసుకోరాదని నిర్ణయించిరి.

జగిత్యాలలో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి

జగిత్యాల, డిసెంబరు 25

జగిత్యాలలో 60 లైన్లుగల టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి యీ నెల 23 న వరంగల్ ఇంజనీరింగ్ సూపర్వయిజర్ ప్రారంభోత్సవము జరిపారు. ఆయన నికింద్రాబాద్‌కు బుక్ చేసిన మొదటి ట్రంక్ కాల్ లో మాట్లాడారు.

...—

మహ్మదాబాదులో హైస్కూలు విద్యార్థుల సమ్మె

పర్గి, డిసెంబరు 25

హైద్రాబాద్ జిల్లా పర్గికాలూకా మహ్మదాబాద్‌లోని జిల్లాపరిషత్తు హైస్కూలు విద్యార్థులు హెడ్మాస్టర్ ప్రవర్తనపట్ల నిరసనగా 21 వ తేదీన సమ్మె ప్రారంభించినట్లు విద్యార్థి యూనియన్ అధ్యక్షునిద్వారా తెలుస్తున్నది.

.....

ఆవునూరులో గంగపుత్ర సంఘం యేర్పాటు

సిరిసిల్ల, డిసెం 25

ఆవునూరు గ్రామంలో యీ నెల 11న శ్రీకిషన్ రావుదేశపాండ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ వెంకటశాస్త్రి గంగాభవాని అవతరణాది విషయాలను గంగపుత్రుల ఆర్థిక యిబ్బందులను పేర్కొంటూ ఈ కులస్తులు స్వయం పురోభివృద్ధిని సాధించుటకై చేయవలసిన కృషిని వివరిస్తూ ప్రసంగించారు. గంగ పుత్రులు తాము యెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకొనుటకు ఒక సంఘంగా యేడుటకు సభలో నిశ్చయించిసంఘఅధ్యక్షుపదవికి శ్రీసేవోయి భీమయ్యను యేకగ్రీవముగా యెన్నుకొన్నారు. కార్యవర్గానికి యీ క్రింది వారు యెన్నికైనారు' ఉపాధ్యక్షులు శ్రీ పాకనర్సయ్య, కార్యదర్శి శ్రీ అంకమ్మ శివయ్య.

అష్టగ్రహకూటమిఅరిష్టనివారణకై యీ నెల 12వ తేదీ ఉదయంప్రభాత ఫేరీతో గంగాభవాని మూర్తులను తొలుత ఊరేగిస్తూ దేవీ మందిరానికి తీసుకుపోయి వాటికి పూజలు జపతపాదులు జరిపించబడ్డాయి.

...—

అలహాబాదు హిందీసాహిత్య సమ్మేళనం

పరీక్షలు సుల్తాన్ బజారు ప్రేమ్‌బాగ్‌లో వున్న హిందీ ఆర్ట్సు కాలేజియందు యీ నెల 26 నుంచి 30 వరకు నిర్వహించబడతాయి వచ్చేనెల 6 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు హిందీ ఆర్ట్సు కాలేజీలో కళాశాల విద్యార్థుల నిమిత్తం హిందీ వక్తృత్వ పోటీలు జరుపబడుతాయి ఈపోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థి చదివే కళాశాలకు రోలింగు షీల్డు బహూకరించబడుతుంది. ప్రథమ ద్వితీయులుగా గెలుపొందినవారికి ఇనాములు లివ్వబడుతాయి.

రైతులుతక్కువ, పంటలు ఎక్కువ

అమెరికాలో వ్యవసాయ కమతాల సంఖ్య, రైతుల సంఖ్య తక్కువగా ఉంది, వ్యవసాయం బాగా అభివృద్ధి చెందుతున్నది దేశములోకెల్లా పెద్ద పరిశ్రమ వ్యవసాయమే. దేశజనాభాలో నగం మందికి ఇదే ఆధారం. వ్యవసాయ శాస్త్ర పరిశోధనల ఫలితాలు దీని అభివృద్ధికి కారణం.

గత 20 ఏళ్ళలో అమెరికా వ్యవసాయ రంగంలో చటుక్కున జరిగిన మార్పులు అద్భుతమైనవి. వాటిచరిత్రిముందు నవలలు తీసికట్టు. కొన్నేళ్ళక్రితం యంత్రాలు వ్యవసాయదారునకు సహాయంగా ఉండేవి అదేవిధంగా ఈ నాడు ఆటోమాటిక్ యంత్రాలు చాల తోడ్పడుతున్నవి. తత్ఫలితంగా 1940 కంటే ఈ నాడు పంటలు అధికముగా పండుతున్నవి. వ్యవసాయ క్షేత్రాల సంఖ్య తక్కువగా ఉన్నా వాటి విస్తీర్ణం యెక్కువగా ఉన్నది.

వ్యవసాయ క్షేత్రాల క్రింద ఉన్న వేల శాతం తగ్గింది. కాని వ్యవసాయ ఉత్పత్తి సగటు విస్తీర్ణం 174 ఎకరాల నుంచి 302 కు పెరిగింది. యీ నాడు ఈ క్షేత్రాలలో అధిక భాగం ఉమ్మడి కుటుంబ కమతాలు పంటలు సమృద్ధిగా పండుతున్నటువంటివి.

జాతీయ రహదార్లు, పట్టణాలు విస్తరణ మూలముగా వ్యవహియము క్రింద ఉన్న భూములు తగ్గిపోవటము, రైతులు ఆధునిక సాంకేతికవిజ్ఞానాన్ని ఆటోమాటిక్ యంత్రాలను ఉపయోగించటం వలన ఈ ధోరణి కొనసాగుతూంటుంది. ఈ నాడు వ్యవసాయ క్షేత్రాలకు యేంతో పెట్టుబడి, ఉన్నత స్థాయి అజమాయిషీ అవసరమవుతున్నది. అందువల్ల క్లిష్ట వాణిజ్యసంస్థలుగా తయారవుతున్నవి; అందువల్ల క్లిష్ట వాణిజ్య సంస్థలుగా తయారవుతున్నవి. జాతీయ సౌభాగ్యానికి పంట భూములు ఆటపట్టవుతున్నవి. పంటలు అధికంగా పండటంవలన వస్తే ప్రతిడాలరు పరిసర పట్టణ ప్రాంతాల ఆర్థిక వ్యవస్థను 3 మొదలు 5 డాలర్లు వంకు పెంపొందింప చేస్తున్నవి.

ఈనాడు ఆధునికవ్యవసాయ క్షేత్రములో జరుగుతున్న కార్యకలాపాలన్నీ గమనిస్తే దానిని కేవలం "వ్యవసాయం" అనవలసి వస్తున్నది. ఆధునిక వ్యవసాయ, వాణిజ్యాలు పరస్పరం ఆధారపడి ఉన్నవని చెప్పటానికి తార్కాణం.

అమెరికన్ వ్యవసాయం, పారిశ్రామిక వ్యవస్థతో దానికి గల కొన్ని వాస్తవిక సంబంధాలను గురించి ఈ సందర్భంలో తెలుసుకోవటం సముచితం. ఆ దేశంలో తయారయిన ఇనుము, ఉక్కు లోహాల మొత్తంలో మూడోవంతు ట్రాక్టర్లు, నూర్పిడి యంత్రాలు పనిముట్లు, నిర్మాణ పరికరాల రూపములో వ్యవసాయ క్షేత్రాల క్రిందే వినియోగింపబడుతున్నది. ఇతర పరిశ్రమలకంటే వ్యవసాయం క్రింద పెట్రోలియం పదార్థాలు యెక్కువ ఖర్చు అవుతున్నవి. అమెరికాలో తయారయిన పైర్లు, ట్యూబుల్లో సుమారు 10.5 శాతం వ్యవసాయ క్షేత్రాలలోఉపయోగింపబడుతున్నవి. పంటల రవాణాలమూలముగాట్రాన్స్ పోర్టు రాబడి సుమారు 16 శాతము జాస్తి అవుతున్నది. యేడాదికి 5 కోట్ల టన్నుల రసాయనికపదార్థాలకు పైగా వ్యవసాయ క్షేత్రాలలోనే ఖర్చుఅవుతున్నవి. పరిశ్రమల తల్లిలాగా ఎంచుకోబడుతున్న వ్యవసాయానికి, పారిశ్రామిక నగరాలయిన మీ కాగో, డెట్రాయిట్ బాల్టిమోర్, బాస్టన్ల లోని విద్యుచ్ఛక్తి ఖర్చుకంటే ఎక్కువ అవుతున్నది.

ఈ నాడున్న భూముల్లోని 58.9 శాతంలో పండుతున్న ధాన్యం లెక్కవేస్తే ఒక్కొక్క రైతు 26 మందికి సరిపోయే ఆహారాన్ని పండిస్తున్నాడు. 1950 లో ఇంతకంటే 2 శాతం జాస్తిగా ఉన్న పొలంలో 28 మందికి మాత్రమే సరిపోయేఆహారం పండించగలిగాడు. 5 లక్షల ఎకరాలలో మాత్రమే గోధుమను పండిస్తున్నా, 1960-61 లో అమెరికాలో ఖర్చు అయిన మొత్తం గోధుమకంటే ఎక్కువగా ఇతర దేశాలకు ఎగుమతిచేశారు, ముసుపటికంటే ఈ నాడు 2,50,000 అవులు తగ్గిపోయినా 750 కోట్ల పౌన్లపాలు అధికముగా లభిస్తున్నవి.

2000 సంవత్సరాల పూర్వ మానవుని వ్రయత్నాలకు లభించని ఈ అమోఘ విజయం గత 20 యేళ్ళలో ఎలా చేకూర గలిగింది?

ముఖ్యమయిన జవాబు: పరిశోధనలు జరపటం; వీటి ఫలితాలను ఆచరణలో పెట్టటం.

అనేక శాస్త్రీయ, జీవనశాస్త్రాలమిశ్రమమే వ్యవసాయ శాస్త్రంగా రూపొందింది. తదనుగుణంగా పరిశోధనలు గాఢంగా పంటలను యెక్కువ పండిస్తున్నారు. పశు గణాభివృద్ధి చేస్తున్నారు. కూరగాయలను సమృద్ధిగా కాయిస్తున్నారు. మేలు రకం గుర్రాల్లనుంచి బలిష్టమైన కోళ్లు జనింపచేస్తున్నారు.

రైతు, పరిశోధనల మధ్య సంధాన కర్తగా విస్తృత సేవాపథకం పని చేస్తున్నది. గోష్ఠులు, ప్రదర్శనాలతోసహా ఉపన్యాసాలు, పర్యటనలు, రేడియో, టెలివిజన్ కార్యక్రమాలు, వ్యాసాలు పుస్తకాలు తదితర బోధనా పద్ధతుల ద్వారా పరిశోధనల ఫలితాలను రయితులు ఆచరణలో పెట్టేటందుకు ఈ విస్తృత కార్యక్రమ నిర్వాహకులు ఎంతో ప్రోత్సాహమిస్తున్నారు.

మద్రాసులో 1962 జనవరి 14 మొదలు ఫిబ్రవరి 20 వ తేదీ వరకూ జరిగే జాతీయ వ్యవసాయ ప్రదర్శనంలోని అమెరికన్ శాలలో అమెరికన్ వ్యవసాయం ఎలా త్వరితగతిని అభివృద్ధి చెందుతున్నదో చిత్రాలలో సవిస్తరంగా చూడవచ్చును.

ఇండియాకు అమెరికన్ శాంతి దళం కార్యకర్తల రాక

కలకత్తా, డిసెం 25

అమెరికన్ శాంతిదళం కార్యకర్తల తొలిజట్టు 23మంది పయనిస్తున్న జెట్ విమానం దట్టమైన పొగమంచు కమ్ముకొనటంచేత ఢిల్లీలో దిగక కలకత్తాలో దిగింది.

ఆ వాలంటీర్లు ఈ నెల 20 వ తేదీ రాత్రికి ఢిల్లీకి రైలులో వెళ్ళి అక్కడి నుంచి పంజాబులో లూధియానా చేరారు. వారక్కడ పని చేస్తూ శిక్షణ పొందుతారు.

అమెరికన్ కాన్సల్ డొనాల్డు సి. ఐడ్ వారిని డమ్‌డమ్ విమానాశ్రయంలో కలుసుకొన్నారు. కస్టమ్సు తనిఖీ పూర్తి అయిన తర్వాత శాంతి సేనకు చెందిన 25 మంది పురుషులు, ఒక స్త్రీ తమ ప్రయాణం ఏర్పాట్లు పూర్తి అయ్యేటంతవరకు ఒక హోటలులో బస చేస్తారు.

వ్యవసాయం వేర్వేరు వృత్తులలో భారతదేశంలో పనిచేయడానికివచ్చిన ఆ ఉత్సాహవంతులు తాము నేర్చుకున్న భాషాజ్ఞానంతో తోటిప్రయాణికులతో సంభాషణలు ప్రారంభించారు.

అమెరికాలోని ఓహైయోస్టేటు యూనివర్సిటీలో ఆ శాంతిదళం తొలి జట్టువారంతా భాష, భారత చరిత్ర, సంస్కృతి, వ్యవసాయ విధానాలలో 10 వారాల పాటు తీవ్ర శిక్షణ పొందారు.

వారంతా తమ ఉద్యోగాలు స్వీకరించేముందు లూధియానాలో అక్కడి విషయాలు, సంగతి సందర్భాలను గురించి మరింత తెలుసుకుంటారు.

"ఈ శాంతిదళం కార్యక్రమంలో వ్యక్తిగతంగా మాకు ముట్టే డబ్బేమీ ఉండదు, అయితే ఈఅనుభవంమాత్రం ధనంకంటే కూడా విలువైనది" అని శాంతిదళానికి చెందిన మిల్టన్ సెల్ (న్యూ యార్కు స్టేట్) అన్నారు. "అమెరికన్ రీతులు మీ పెరుద్దటానికని మేము ఇక్కడికి రాలేదు. వ్యవసాయానికి సంబంధించినంత వరకు కొన్ని విషయాలు తెలిపేటందుకు ప్రయత్నించగలం. మేము పనిచేసేవారికి ఎక్కువ స్నేహపాత్రులమై మమ్ములనుగురించి వారు మరింతఎక్కువగా తెలుసుకొనేటట్టు చేయగలం. ఈలక్ష్యం సిద్ధించినట్లయితే మన ఉభయ దేశాలవారు పరస్పరం అర్థంచేసుకొనేటందుకూ, అంతర్జాతీయ స్నేహ సౌహార్దాలకు దోహదము చేకూరగలిగినవారమవుతామని నా విశ్వాసం" అన్నారాయన.

ఈ తొలిజట్టులో ఏకైక మహిళ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని మిసెస్ జేమ్స్ కైరన్న్. ఆమె భర్త వృత్తి విద్యాబోధకుడుగా పనిచేస్తాడు.

అమెరికా నుంచి ఆశాంతిదళం వారు పయనించిన జెట్ విమానంలో నుంచి మిన్నసోటాకు చెందిన కెనెత్, కిత్ షెర్వర్ దిగుతూంటే ఒక వ్యక్తే ఇద్దరుగా కనిపించినంత ఆశ్చర్యం కలిగించింది ఆక్కడి ప్రజలకు. ఆ కవలల రూపురేఖా విలాసాలలో ఏమాత్రం వ్యత్యాసం కనిపించదు. తాముమిన్నసోటా యూనివర్సిటీలో అనేక మంది భారతీయవిద్యార్థులను కలుసుకొన్నామనీ, తాముపనిచేయబోతున్న పంజాబుకు చెందిన విద్యార్థులు ఇద్దరినికూడా కలుసుకున్నామనీ వారు చెప్పారు.

భారతదేశాన్ని గురించి తాము విన్నామనీ, చదివి తెలుసుకున్నామనీ అందుచేతనే ఇక్కడ పని చేయ నిశ్చయించుకొన్నామనీ ఆ వాలంటీర్లు అన్నారు.

—

గుంటూరులో బెంచి మేజిస్ట్రేట్ల నియామకం

(ఓ. వి.)

గుంటూరు, డిసెం 25

గుంటూరు ఫస్టుక్లాసు బెంచి మేజిస్ట్రేటు కోర్టుకు స్పెషల్ మేజిస్ట్రేట్సుగా (1) శ్రీనరహరిశెట్టి- అంజనేయులు నాయుడు (2) పటుకూరు మస్తాన్ (హరిజన్) (3) కె ఎమ్. ఇబ్రహిమ్‌గార్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. నెం. 3614 ది.14-12-61 సం. నియమించుచు ఉత్తర్వులు గుంటూరు జిల్లాజడికి కలెక్టరుకు పంపినట్లు తెలుస్తున్నది.

...—

నెహ్రూఢిల్లీప్రయాణం

శాంతినికేతన్, డిసెం 25

నేటి ఉదయం 9 గంటలకు ప్రధాని నెహ్రూ ఢిల్లీ వెళారు.

కొద్ది రోజులు మాత్రమే మిగిలాయి...
హమామ్ సబ్బు పోటీకి
మీ ఎంట్రీ ఫారం సంపించేటందుకు
ఆఖరు తేదీ 31, డిసెంబరు, 1961

మొదటి బహుమానం: రూ. 2000/-, రెండో బహుమానం: రూ.1000/-, మూడో బహుమానం: రూ.500/-
10 కన్సోలేషన్ ప్రయిజులు: రూ. 50/- ఒక్కొక్కటి

గెలుపొందేటందుకు ఈ ఐదు వాక్యాలనూ, క్రింద ఉదహరించిన విశేషణాలలో ఏది సరిఅయినదని మీకుతోస్తే దానిని ఖాలీజాగాలలో రాయండి. ఒక్కొక్క వాక్యానికీ ఒకే విశేషణం కావాలి. తరువాత హమామ్ సబ్బు కోసం, ఆరు పదాలు మించకుండా నినాదం రాయండి.

1. నాకు హమామ్ అంటె ఇష్టము ఎందుకంటె...
2. నేను హమామ్‌ను కొంటాను ఎందుకంటె...
3. నాకు హమామ్ సబ్బుతో స్నానం ఆహ్లాదకరం ఎందుకంటే...
4. నేను హమామ్‌నే ఎంచుకొంటాను ఎందుకంటే...
5. నాకు హమామ్ అంటే ప్రేమ ఎందుకంటే...

సర్వదా హమామ్ ఉపయోగించండి.
టాటా ఉత్పత్తి

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412

హైద్రాబాదు, డిసెంబర్ 25
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	50-00 52-00
గుజ్జులు	53-00 55-00
నెం. 19 నెంబర్లు	50-00 54-00
దొడ్డు బియ్యం	47-00 49-25
గర్కలు	46-00 50-00
వానకరాంలు	52-00 55-50
బంగారు తీగెలు	68-00 70-00
గొట్టెబియ్యం	42-00 46-00
24 నెంబర్లు	68-00 70-00
ఎస్.కె.కె. బియ్యం	42-00 46-00
కొత్తసాంబర్లు	58-00 70-00
పాతసాంబర్లు	68-00 82-00
కుసుమ బియ్యం	60-00 62-00
పచ్చజొన్నలు	81-00 94-00
చట్టి జొన్నలు	83-00 85-50
తెల్లజొన్నలు	36 00 41-00
పసుపు	122-00 132-00
కందులు పెద్దవి	40-00 43-00
కందులు చిన్నవి	36.00 39-50
మినుములు	62-00 66-50
సెనగలు	48-00 52-00
పెసలు	37-00 44-00
ఉలవలు	28-00 32-00
తెల్లం	29-00 37-00
మిరపకాయలు	75-00 140-00
చింతపండు	70-00 116-00
ఉల్లిగడ్డ	13-00 17-00
యెల్లిగడ్డ	92-00 102-00
తెల్లనువ్వులు	120-00 145-00
ఆముదాలు	65-00 67-00
ధనియాలు	50-00 64-00
కుసుమలు	46-00 52-00
యిలాతిపల్కు పెద్దది	90-00 99-00
యిలాతిపల్కు సం॥ 18	73-00 75-00
బన్సి గోధుమలు	56-00 60-00
కర్‌బతి గోధుమలు	49-00 53-00
పత్తిగింజలు	31.00 35-00
కందిపప్పు పెద్దది	63-00 64-50
కందిపప్పు చిన్నది,	52-00 54-00
సెనగపప్పు	55-00 62-00
మినుపపప్పు	83-00 85-00
పెసరపప్పు	59-00 61-00
పల్కునూనె 10 కిలో	17-62 17-75
కల్నిపిండి	23-50 23-75
అనుములు	38-00 41-00

...—

వెండిబంగారుధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, డిసెం 25

బంగారం	120-00
ఆర్నోక్ చీప్	120-25
నవరత్న	95-00
వెండి (1కిలోగ్రాంధర)	209-00
చిల్లర (10గ్రాంలధర)	2-12

...—

సూరజ్ జ్ఞానప్రకాష్ భజనమండలి

సూరజ్ జ్ఞాన్ ప్రకాష్ భజనమండలికి యిటీవల జరిగిన యెన్నికలలో యీ క్రిందివారు నూతన కార్యవర్గానికి యెన్నికయినారు అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు జి నరసింహ, యం. మహేశ్వర్, ప్రధాన సహాయ కార్యదర్శులు శ్రీ యం. రాజారాం, శ్రీ పి. లక్ష్మయ్య ఆర్గనైజరు శ్రీ జి. లక్ష్మీనారాయణ, కోశాధికారి శ్రీ కె. కిషన్ రావు మరో 11 మంది సభ్యులుగా ఎన్నికైనారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్,
హైద్రాబాద్.
టెండర్ నోటీసు

మహబూబ్‌నగర్ నగరములో ఉన్న బ్యాంక్ భవనమునకు మరమ్మతులు చేయుటకుగాను రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి టెండర్లు కోరబడుచున్నవి. అంచనా వేయబడిన మొత్తము రు. 5,000/- కొటేషన్లు అందచేయుటకుగాను పని షెడ్యూలు నకలు మేనేజరు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్, మహబూబ్‌నగర్ నుండిగాని లేక హైద్రాబాద్‌లో గన్‌ఫౌండ్రివద్ద బ్యాంక్ హెడ్ ఆఫీసు స్టేషనరీ డిపార్టుమెంటునుండి గాని కార్యాలయము పనిచేయు వేళలయందు పొందగలరు.

టెండర్లు పైన చెప్పిన ఏ ఒక కార్యాలయమునకు గాని 5-1-1962 తేది, సా॥ 2-00 గంటలకు మించకుండా అందునట్లు పంపవలెను.

సెక్రెటరీ.

మావద్ద దొరకు గ్రంథములు
విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు
శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత
"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము
ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మిసైజు 187 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరాకాండ)
(డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర

ఉర్దూ పత్రికారచనపై గోష్ఠి

రాష్ట్ర మంత్రి శ్రీ మందుముల అధ్యక్షతన

హైదరాబాదు, డిసెం 25

రాష్ట్ర ఉర్దూ మహా సభల సందర్భములో నిన్న సాయంత్రం నిర్వహించిన ఉర్దూ పత్రికా రచన గోష్ఠికి రాష్ట్ర స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు అధ్యక్షత వహిస్తూ యీ వృత్తి నవలంబించిన ఉర్దూ రచయితలు యెదుర్కొంటున్న ఆర్థిక యిబ్బందులను ప్రస్తావించారు. రాజకీయ వర్గాల మద్దత్తు సంపాదించుకుంటే నేగాని వాటి సమస్యలు పరిష్కారం కావన్న అభిప్రాయాన్ని వ్యక్తము చేశారాయన.

జాతీయ సమైక్యతను గురించి పేర్కొంటూ దీనిని సాధించుటకుపత్రికలు యెంతో కృషి చేయవలసి వున్నదన్నారు.

"రహీసు మాదక్కన్" అసిస్టెంట్ ఎడిటర్ అబ్దుల్ ఖాదర్ జిలానీ రాష్ట్రంలోని ఉర్దూ పత్రికలు యెదుర్కొంటున్న సమస్యలను యిబ్బందులను పేర్కొంటూ ఒక తీర్మానాన్ని సదస్సులో ప్రతిపాదించారు. ఉర్దూ పత్రికలు బలపడటానికి కావలసిన సౌకర్యాలను కల్పించి తగువిధముగా ప్రోత్సాహ మివ్వవలసిందని తీర్మానములో అభ్యర్థించబడింది. మిలాప్, డైలీన్యూస్, సనశారత్ టైమ్స్ సంపాదకులు శ్రీయుతులు యుద్ధవీర్, వి. వి. రాజు, బంకట్‌లాల్ ఓజా ప్రభృతులు తీర్మానాన్ని బలపర్చారు. సదస్సు ప్రారంభకులు శ్రీ రణవీర్

రాకపోకలు

వైద్య, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి.వి.జి. రాజు విజయవాడ, వాల్తేరులకు వెళ్లి డిసెంబరు 29 వ తేదీన సాయంత్రం 4 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

...—

ఆంధ్ర నాటక కళా పరిషత్సభలు వాయిదా

(స్వ. విలేఖరి)

గుంటూరు, డిసెంబర్ 25

ఆంధ్ర నాటక కళాపరిషత్తు 22 వ వార్షికోత్సవాలు అని వార్యమైన కొన్ని కారణాలవలన జనవరి 12నుంచి 16వ తేదీ వరకు జరుగునట్లువాయిదా వేయబడినవి. అనలు వెనుకటి కార్యక్రమం ప్రకారం, ఈ నెల 23 నుంచి 30 వరకు జరుగ వలసియున్నవి.

.....

నంద్యాలలో నేత్ర వ్యాధుల చికిత్స

జనవరి 10 వరకు క్యాంపు నిర్వహణ

హైదరాబాద్, డిసెం 25

కర్నూలుజిల్లా నంద్యాలవద్ద ప్రభుత్వ సరోజినీదేవి నేత్ర చికిత్స ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించబడిన నేత్రవ్యాధుల క్యాంపులో నారం రోజులలో దాదాపుర్‌వేలరోగులకు చికిత్స జరుపబడింది, డిసెంబర్ 10 వ తేదీన ప్రారంభింపబడిన ఈ క్యాంపు 1962జనవరి 10వరకు నిర్వహించబడుతుంది.

సరోజినీదేవి ఆస్పత్రి సూపరింటెండెంట్ డా॥ పి. శివారెడ్డి రెండు తడవల ఈ క్యాంపును దర్శించి 700 రోగులకు కంటి ఆపరేషన్‌ల చేశాడు.

—

ఢిల్లీకి ప్రధాని నెహ్రూ రాక

న్యూఢిల్లీ, డిసెం 25

ప్రధాని నెహ్రూ శాంతినికేతన్ నుండి ఢిల్లీకి నేటి మధ్యాహ్నం తిరిగి వచ్చారు.

హాజరు కానందున ఆయనస్థానే స్థానిక "మిలాప్" సంపాదకులు శ్రీ యుద్ధవీర్ సదస్సులో, ఆయన ప్రారంభోపన్యాసాన్ని చదివి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మీర్ అక్బర్ అలీఖాన్ ప్రతిపాదించిన జాతీయ సమైక్యతా తీర్మానము యేకగ్రీవంగా ఆమోదించబడినది.

జాతీయసమైక్యతను సాధించుటకై కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తీసుకొన్న చర్యలను ప్రస్తావించి ఉర్దూ మాట్లాడటం వ్రాయటం నేర్చినవారు తెలుగును తెలుగు మాతృభాషకలవారు ఉర్దూను అభ్యసించి తద్వారా జాతీయ సమైక్యత సాధనకై జరిగే కృషికి దోహదం చేయాలని తీర్మానంలో విజ్ఞప్తి చేయబడినది.

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, డిసెం 22	
ప్రారంభ ధర:	34.2[illegible]
ముగింపు ధర:	34.22

వేలం ప్రకటన

ఈ దిగువ మదహరింపబడిన నిరుపయోగమైన మార్సెనిట్రాన్స్ మిటర్ల యొక్క విడిభాగములను నగరుఅమ్మకమునకు ట్రాన్స్ మిటింగ్ స్టేషన్ సరూర్‌నగర్, హైదరాబాద్ నందు 29-12-1961 శుక్రవారం ఉ॥ 11-00 గంటలకు ఆలిండియా రేడియో, హైదరాబాద్ వారిచే బహిరంగ వేలము నిర్వహించబడును.

స్టీల్ రాక్స్, స్టీల్ ఫ్రేములు, రాగికనెక్టింగ్ వైర్లు, ఆర్. యఫ్. సీల్స్, ట్యూనింగ్ కన్‌డెన్సర్స్, ఇత్తడి ప్లేట్లు, పోర్సిలైన్ ఇన్సులేటర్స్, సీసముతో మూయబడినవి మరియు రబ్బరు ఇన్సులేటెడ్ కాపర్ వైర్లు, నీళ్ల ట్యాంకు, జి. ఐ. పైపులు, కాపర్ ట్యూబులు, అనేక రకములైన ఇనుప, ఇత్తడి, స్టీల్ సరుకులు మరియు ఇతర పనికిరాని సామానులు.

వేలమునకు సంబంధించిన వస్తువులను 28-12-61 తేదీ ఉ॥ 11-00 గం॥ నుండి 5-00 గం॥ వరకు ట్రాన్స్‌మిటింగ్ స్టేషన్ సరూర్‌నగర్ హైదరాబాద్ వద్ద తనిఖీ చేయవచ్చును.

DA-668(8)/61

పోషకులకు

మా అడ్రసులో తాత్కాలిక మార్పును గమనింప కోరుచున్నాము.

రాయల్ ఏజన్సీస్

స్టాకిస్టు:— వివిధ కంపెనీల సైకిళ్ళు, వాటి వివిధ భాగములు.

పాత అడ్రసు	కొత్త అడ్రసు
నెం. 15-2-33, గోల్ మసీదు ఎదుట, సిద్దంబర్ బజార్ హైద్రాబాద్ (ద).	నెం. 15-9-960 స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్, మహబూబ్ గంజ్, ఛాంచి: హైద్రాబాద్(ద) పక్కన.

కూలిపోవుచున్న పాత భవనమును తిరిగి నిర్మించుట కారణము

ఫోన్: 4848.



సుద్రానులో జనవరి 14 మండి ఫిబ్రవరి 20 వరకు జరిగే జాతీయ వ్యవసాయ ప్రదర్శనంలో ఏర్పాటుకాగల అమెరికా పెవిలియన్ నమూనా.

డ్రైనేజి స్కీం పూర్తికి డబ్బు మదుపు అవసరం

అల్లూరు మురుగు ప్రాంతం వారికి ఉపముఖ్యమంత్రి సలహా

నెల్లూరు, డిసెం 25

అల్లూరు మురుగు నీరుపారుదల పథకము అమలు జరిపి దానిని పూర్తి చేయుటకై పథకము పూర్తిచేయుటకు అయ్యేఖర్చు మొత్తాన్ని ఆ ప్రాంతానికి చెందిన వారు యకరానికి రూ. 2 వందలు చొప్పున విరాళాల రూపంలో డబ్బు మదుపుపెడితే పని త్వరితంగా పూర్తిచేయబడుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి తెలియచేశారు.

అల్లూరు మురుగు ప్రదేశానికి చెందిన వారి తరపున ఒక రాయబార వర్గం యీ నెల 21 న ఉపముఖ్యమంత్రిని కలుసుకొని అందచేసిన మెమొరాండానికి ఆయన యిచ్చిన జవాబులో పైవిధంగా సూచించారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి యీ సందర్భంలో జిల్లా కలెక్టరు తదితర అధికార్లతోను ముందు సంప్రదింపులు జరిపి తనను కలిసిన ప్రతినిధులతో యిచ్చిన సమాధానంపై అభిప్రాయాన్ని వెంటనే తెలిపితే ఈ పథకం శీఘ్రంగా పూర్తిచేయుటకు వీలుపడుతుందని లేకుంటే ప్రభుత్వం తన వీలునుబట్టి దీనిని అమలుకు తీసుకొంటుందన్న భావాన్ని వ్యక్తం చేశారు. భూముల పంపిణీవిషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని వివరిస్తూ అందుబాటులోవున్న మొత్తం భూమిని సాధ్యమైనంతలో భూమిలేని పేదలకు పంచడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించిందని ఆయన చెప్పారు.

అల్లూరు మురుగు ప్రాంతానికి చెందినవారు ఉపముఖ్యమంత్రికి అందచేసిన మెమొరాండంలో తమప్రాంతమందు 4 వేల 7 వందల యకరాలు బంజరుగా వున్నదని అదంతా సారవంతమైనదైనా దానిలో 2 వేల 7 వందల యకరాలభూమి ఎల్లప్పుడు చిత్తడినేలగానే వున్నందున ఇది సేద్యయోగ్యం కాకుండా వున్నదని నీరు నిలవని ప్రదేశంకూడ దీనిప్రభావానికి గురికావడం అప్పుడప్పుడు తటస్థిస్తున్నదని వివరించబడినది. ఈ ప్రదేశంలో వున్న 15 గ్రామాలలో వెనుకబడ్డ తరగతులకు చెందిన 2 వేల కుటుంబాలు నివసిస్తున్నాయని, పబ్లిక్ వర్క్సుశాఖ యీ మురుగు నీటిపారుదల పథకము రూపొందించి అమలు పరచే పక్షంలో ప్రభుత్వం యీ కుటుంబాలకు వ్యవసాయ యోగ్యమైన భూములనుఇచ్చి తోడ్పడుటకు వీలేర్పడగలదన్న ఆశాభావాన్ని రాయబారవర్గ సభ్యులు మెమొరాండంలో వ్యక్తం చేశారు.

ఈ పథకము అమలువల్లఈప్రాంత భూములనుంచి సాలీనా 70 వేల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేఅవకాశమున్నదని పథకం పూర్తి చేయుటకు అయ్యేఖర్చు రూ. 10లక్షలకు మించదని దానిలోతెలుపబడినది. అల్లూరులో అమలు జరుపనుద్దేశించిన మురుగు నీటిపారుదలపథకానికి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టరు ఉపముఖ్యమంత్రివివరించారు. ఉపముఖ్యమంత్రి శ్రీకొండా వెంకటరంగారెడ్డి తర్వాతఉడ్‌హౌస్ పేటకువెళ్ళిఅక్కడ నివసిస్తున్న యానాదులను కలుసుకొని వారి సమస్యలను, యిబ్బందులను తెలుసుకొన్నారు. సాయంత్రంలయన అల్లూరు ఇన్‌స్పెక్షన్ బంగళావద్ద జరిగిన సభలో భూమిలేని పేదలకు 180 పట్టాలను బహూకరించారు.

మాలవ్యా విగ్రహ ఆవిష్కరణ

బనారస్ హిందూ విశ్వవిద్యాలయంవద ఉపరాష్ట్రపతిచే

వారణాసి, డిసెం 25

బనారస్ హిందూ విశ్వవిద్యాలయం బయట కొమ్మిది అడుగుల ఎత్తుగల పండిత మదన మోహన మాలవ్యా కాంస్య విగ్రహ ఆవిష్కరణతో మాలవ్యా శతాబ్ది జయంత్యుత్సవాలు నేడు ప్రారంభమైనవి. ఈ ఉత్సవాలు వారంరోజులపాటు జరుగుతవి. మాలవ్యా విగ్రహాన్ని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ఆవిష్కరించారు.

విద్యావేత్తలు పండితులు విద్యార్థులు రెండువేలకుపైగా ఈ ఆవిష్కరణోత్సవాన్ని తిలకించారు. గొప్ప దేశభక్తుడు పండితుడు రాజకీయవేత్త బనారస్ హిందూ విశ్వవిద్యాలయ స్థాపకుడగు మాలవ్యాకు నివాళుల అర్పించారు.

1939 లో పండిత మాలవ్యా డాక్టర్ రాధాకృష్ణన్ ఈ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా నామినేట్ చేశారు. రాధాకృష్ణన్ ఇరువది సంవత్సరాలపాటు ఈ పదవిని నిర్వహించారు. మాలవ్యా విగ్రహం పదకొండు అడుగుల ఎత్తు చలువరాతి గద్దెపై స్థాపించబడింది. ఈ స్మారక చిహ్న నిర్మాణాన్ని ఒక బొంబాయి సంస్థ నిర్వర్తించింది.

—

గౌహతిలో భూకంపం

గౌహతి, డిసెం 25

నేటి సాయంత్రం 4-55 లకు 2 సెకన్లపాటు యిక్కడ భూమి కంపించింది.

గద్వాలలో దొంగతనాలు

(మా విలేఖరి)

గద్వాల, డిసెం 25

గద్వాలలో జరిగే దొంగతనాలు ఒక ప్రత్యేక నైపుణ్యమూ, దురాలోచనా, అధికార వర్గాల మనోదృక్పథాలూ అన్నిటినీ కలిచుకొన్నట్టి వారిచేతనే జరుగుతున్నట్టుగా యిటీవల మళ్ళీ విజృంభించుచున్న దొంగతనాల విధానాలూ, వానికి గురయిన హతభాగ్యులనూ చూడగా కనిపించుచున్నది.

సాధారణముగా యీ దొంగతనాలన్నీ కూడా జీవుళార్లలో తిరుగలేనివారూ, యే సదస్సులలోనూ మెంబర్లు కానివారూ, కేవలము మట్టి యిండ్లలోవుంటూ ఆపూటకాపూటకాలించుకొనేవారూ నెలసరి జీతాలతో పథం రోజులు యేకాదశులు చేయవలసినట్టివారల యిండ్లూ, పబ్లిక్ బజారులూ, రాజవీధులూ అయినప్పటికీ సిగరేటు దుకాణాలవారికొట్లూ, గుడిశెలే యీ దొంగతనాలకు గురి అగుచున్నవి. ఇలాంటి అనామకులయిన కేవలము పోటర్లు మాత్రమే అయిన పౌరులు చినిగిన గుడ్డలూ కాలి నడకలతో వెళ్ళి మొరపెట్టుకున్నా అధికారులు గుర్తించరూ అంగీకరించరులే అన్న గట్టి ధైర్యము యీ అసాంఘిక మూకలకు ధ్రువపడింది. అందుకే అధికార వర్గాల కళ్ళనీళ్ళు తుడుపులుగా మధ్యమధ్య కొన్నిరోజులు విశ్రాంతి తీసుకుంటూ మళ్ళీ విజృంభిస్తున్నారు.

స్థానిక రాజకీయ వర్గాల వారి దృష్టి ప్రస్తుతము కేవలము యెన్నికల విషయములోనే కేంద్రీకృతమై వుండటముతో వారు అందరికోసూ అవసరాలుండగలవు కనుక యెవరినీ యేమీ అనక అందరినీ సమదృష్టితో చూస్తున్నారు. నష్టపడిన బాధితులు చెప్పుకొంటే వారి మొరలను వింటూ ఆయ్యోఅని సానుభావ ప్రకటనలతో వారిని పంపివేస్తున్నారు. పై అధికారులకు యెందుకు తెలుపుకోరూ,

(మొదటిపేజి తరువాయి)

కాంగ్రెసులో వుండి సంస్థకు వ్యతిరేకంగా విధ్వంసక చర్యలకు పూనుకొనేవారు క్షమార్హులు కాని ఘోరాపరాధం చేసినట్లేనన్న అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

కమ్యూనిస్టులు వచ్చేఖనరల్ ఎన్నికలలో ఓటర్లముందుకువచ్చి నిలబడలేరనీ దానికి కారణము వారు చైనా దురాక్రమణ వ్యవహారం పట్ల అనుసరించిన వైఖరే పెద్ద అవరోధముగా పరిణమించగలదని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యవసాయ మంత్రిగా శ్రీరామచంద్రారెడ్డి చేసిన కృషిని మొదలయిన వాటిని వివరించారు.

వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీ కె. కనకరత్నమ్మ మానుకోట, నర్సంపేట, ములుగు తాలూకాలలోని రాజకీయబాధితులకు సత్వరము భూములను మంజూరు చేయవలసిందని ప్రభుత్వానికి సూచించారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కాంగ్రెసు సాధించిన విజయాలను తెలిపి పంచవర్ష ప్రణాళికల ప్రగతి లక్ష్యాలను వివరిస్తూ వాటి ద్వారా పొందిన ప్రయోజనాలను చెప్పారు. ఎన్నికలలో చలమచర్ల నియోజక వర్గము నుంచి పోటీచేయనున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గంధి మల్లికార్జునరావు వందనసమర్పణ చేశారు.

(ఎ. ఎస్. ఎస్.)

అసలు మీదు స్థానికాధికారులకు రిపోర్టుచేస్తున్నారా? అని కొందరిని మా విలేఖరి అడగగా స్థానికాధికారులకు రిపోర్టుచేయలేదే, దొంగలను చూపుమంటారనీ, పై అధికారులకు తెలిపితే వారు యెవరినో ఇచటికి పంపడమూ ఆ వచ్చినవారు, వచ్చి వెళ్ళడమూ, ఆ తర్వాత కొన్నిరోజులు సంఘటనలు తాత్కాలిక నిలుపుదలలు కావడమూ, తద్వారా పరోక్షంగా కొందరికి ఆర్థిక సహకారము మాత్రమే చేయడమవుచున్నది కాని ఆ వ్యాపారము మాత్రము సాగుతూనే వుంటుంది" అన్నారు. ఈ రౌడీ శక్తులకు స్థానికములో యింత స్వేచ్ఛా వాతావరణము కలుగడానికి పోలీసు స్టేషను వీదలకు అందరాని దూరంలో, నీటికి మైలున్నర దూరంలోని రైల్వే స్టేషన్ వద్ద వుండడమొక పెద్ద కారణమైంది.

యీనెల 20 వ తేదీ బుధవారము రోజు రాత్రి వరుసగా ఒకే సారి బాదావు యేడెనిమిది సిగరేట్లు అమ్ముకునే పాన్ బీడాషాపులు సమూలముగా దోపిడీలకు గురి అయినవి. యీ అన్ని అంగళ్ళు మైన్ బజార్లలోనే రోడ్డుకు ఆనుకొనియున్నవి. ఇందులో కొన్ని దుకాణాలు యింతకుపూర్వం ఒకసారి దోపిడీలకు గురిఅయినట్టివే. వాళ్లు కాస్త తేరుకునేసరికే మళ్ళీ వాళ్ళంగళ్ళు దోపిడీ చేయబడినవి రెండవసారి. ఒక పాన్ బీడా షాపు యజమానిని విచారించగా మా విలేఖరితో పట్టపగలుమాదిరి శారదరాత్రి వెన్నలా, వీధిలైట్లూ వుండగానే తన అంగడి తాళాలు పగులగొట్టబడినవనీ, ఆ తాళాలు ప్రక్కన కాల్వలో పడియుండినవనీ వాటిని ఆ తాళాలను చూపాడు. వాటికి సుత్తె పోటుల గుర్తులు బాగాకన్పిస్తున్నవి. రాత్రిళ్ళు లైట్లు ఆరిపోయిన తర్వాత, 8గంటల తరువాత నుంచి యీ దొంగతనాలు జరుగుతున్నవి. కొందరు తాలూకా పంచాయతీ సమితి సభ్యులు మా విలేఖరితో మాట్లాడుతూ యిటీవల యీ తాలూకాలోని కొన్ని పల్లెలలో జరిగిన పెద్ద పెద్ద దొంగతనాలు కూడా వెలుబడాటానాపోలీసులు రికార్డే చేసినట్టుగా కనపడడము లేదన్నారు.

యీనెల 21నఇక్కడికిపదిమైళ్ళలో వుండే ముల్దకల్లు క్షేత్రములో జంగే జాతరలో (21-12-01 రథోత్సవము) జూదము వేలరూపాయలలో జరిగిందనీ, ప్రభుత్వ నిర్బంధ బంధనాలనుంచి తప్పించుకొనుటకు అంతరంగిక రహస్య ఒప్పందాలనూ జరిగినవనీ అనుమానముగా వుందనీ, గద్వాల పోలీసు అధికారులూ, తాశీలధికారులందరూ అచట క్యాంపు చేశారనీ తెలుస్తున్నది.



రెండు ఇంజన్లుగల బెల్వెడేర్ హెలికాప్టరీ దళం పెద్ద పెద్ద బరువులు మోయడానికికూడా బ్రిటిష్ రాయల్ ఏర్‌ఫోర్స్‌లో పనిచేస్తున్నాయి.

ఇల్లెందు సీటును ఎగుమతి సరుకులకు ప్రమాణాలు

(మొదటిపేజీ తరువాయి)

శ్రీ శీలం సిద్దారెడ్డి (జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంటు) అధ్యక్షతన సమావేశము స్థానిక శ్రీ ఉమామహేశ్వర కళామందిరంలో ఏర్పాటు చేయబడినది- మంత్రి ప్రసంగించుతూ కాంగ్రెసు చేస్తున్న కార్యక్రమాలు పాలు మనఅభివృద్ధిపట్ల యితర దేశములకు గల కలుపను నెహ్రూజీ నాయకత్వమునుగురించి ప్రతిఒక్కరికి తెలుపవలెనని కాంగ్రెసు కార్యకర్తలకు బోధించారు- ఇతర పార్టీల ప్రణాళికల ఉద్దేశములను నేటి మన కాంగ్రెసు ప్రణాళికల అంచనాలను పోల్చి చెబుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు స్వతంత్రపార్టీ వెనుకటి కలలతో ఏకచ్ఛత్రాధిపత్యమునకై పురుగులు పూగుచున్నదనీ అదేవిధముగా అన్నిపార్టీల వారుకూడ తమ తమ లోపాలను గ్రహించకుండా తమకు ఓట్లుచేసి తమ ప్రభుత్వమును స్థాపించుటకు సహకారము యివ్వవలసినదని ప్రాధేయపడుట జరుగుతున్నదనీ ప్రజలు వారికి తగు బుద్ధి చెప్పుట యిప్పటివరకు జరుగుతూనే యున్నదనీ యీ ఎన్నికలలో వ్యక్తిద్వేషములో గాని కులమత భేదములు గాని ఏ యితర విషయములుగాని దృష్టిలో వుంచుకొని కాంగ్రెసు సంఘాని రానీయవద్దని విన్నవించారు.

తరువాత శ్రీమతి లక్ష్మీకాంతమ్మ కాంగ్రెసు మనకు శరణ్య మంటూ స్త్రీలు ఓటింగు సమయమున తమ తను వ్యక్తిస్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని కోరారు-

శ్రీ జలగం వెంగళరావు శ్రీ దుగ్గినేని వెంకయ్య ప్రసంగిస్తూ మధిర నియోజకవర్గంలో కాంగ్రెసు సుప్రతిష్ఠితంచేసి నెహ్రూ పరిపాలనకు చేయూత నివ్వాలని విన్నవించారు.

రచయితలకు సూచన

పుస్తకములను తప్పులులేకుండ దిద్ది, సరసమైన ధరకు చక్కగా అచ్చువేసి, వాయిదా ప్రకారము ఇచ్చెదము. ఈ సదవకాశమువలన లాభము పొందండి.

మేనేజరు

గోలకొండ పత్రిక,

హైదర్‌గూడా రోడ్, హైద్రాబాద్

నగర వార్తలు

శ్రీవిశ్వశాంతి శ్రీమహారుద్రయాగం

సబ్బమండి శ్రీరామమందిర్ వద్ద విశ్వశాంతి నిమిత్తం శ్రీ మహారుద్రయాగ సప్తాహము, అన్నదానము ఈ నెల 24 నుండి 30 వరకు జరుగుచున్నవి. 31 వ తేదీ ఆదివారం ఉదయము గజవాహనముపై భగవంతుని సేవ తీయబడి సంగంవద్దకు అవభృథస్నానముకై వెళ్ళుదురు. 24 వ తేదీన శ్రీ వాసుదేవ నాయకు (ఎం. ఎల్. ఏ) 25న సాయంత్రం శ్రీ కొండా లక్ష్మణ్‌లు యాగమునకు హాజరైనారు. 28వ తేదీ సాయంత్రం మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి రానున్నారు.

—

గోవా రేడియో

తిరిగి పనిచేస్తున్న వైనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25

గోవాలోకి భారతసైన్యాలు ప్రవేశించిన సందర్భంగా పోర్చుగీస్ వారు గోవా స్టేషన్‌ను నష్టపరచినందువల్ల అదిమూతపడి ఉండెను. ఇప్పుడు గోవా రేడియో స్టేషన్ మరమ్మతు చేయబడి తిరిగి యథాప్రకారంప్రసార కార్యక్రమాల నిర్వహిస్తున్నది. నిన్న మధ్య రాత్రి నుండి ఈ స్టేషన్ పని చేస్తున్నది.

జనవరి 8 వ తేదీ ఆఖరి రోజు

జెమినీ సర్కస్

(ఆసియాలోకెల్లా పెద్ద సర్కస్)

రోజూ 2 ఆటలు: 6-15, 9-15.

GEMINI CIRCUS

నేడు 2 ఆటలు: 6-15, 9-15.

గోషామహల్ స్టేడియం, హైద్రాబాద్

పోషకులు యీ సర్కస్ సికింద్రాబాద్‌లో ప్రదర్శన లివ్వదని గమనించ ప్రార్థన.

నేడే చూడండి! నేడే చూడండి!

ప్రేక్షకులు రోజు రోజుకు ఎక్కువగుచున్నారు. ఇంపైన పాటలు, కాశ్మీర్ దృశ్యములు చూచి ఆనందించండి. శంకర్ జైకిషన్ యొక్క కొత్త ఫక్కీపాటలు ఒక విధమైన సంచలనము కలిగించినవి.

సుబోధ్ ముఖర్జీస్ జంగ్లీ (ఈస్టుమ్యాన్‌కలర్)

తా॥ అందాల రాణి సైరాబాను, షమ్మీకపూర్, శశికళ, అనూప్‌కుమార్, ఆఘా, లలితాపవార్, హెలెన్.

నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ సంగీతం: శంకర్ - జైకిషన్.

దిల్‌షాద్ హైద్రాబాద్. కమల్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.

అన్ని థియేటర్లలోను 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

నిరాశ చెందకవెంటనే సీట్లు బుక్ చేసుకోండి.

4 వారముల వరకు కాంప్లిమెంటరీలు లేవు.



—:ప్రకాశ్ పిక్చర్స్ విడుదల:

29-12-61 తేదీన మ్యాటినీతో గొప్ప ప్రారంభం!

యువతీ యువకులకు మరులగొలిపి ముద్దుముద్దుగా మైమరపించు ముచ్చటైనచిత్రం. మిమ్ములను మరీ, మరీ మురిపించు నాగేశ్వరరావు ద్విపాత్రాభినయము తప్పక చూడండి.

అన్న పూర్ణా వారి

ఇద్దరు మిత్రులు

నిర్మాత: డి.మధుసూదనరావు B. A. దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు. సంగీతం: యస్. రాజేశ్వరరావు.

తా: నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, రాజసులోచన. జి. వరలక్ష్మి. ఇ. వి. సరోజ, సూర్యకాంతం, శారద.

ఒకే పర్యాయము:

దీపక్ మహల్ - హైద్రాబాద్ శుక్రవారం 3 ఆటలు: 2-45, 6-00, 9-30. శని, ఆది, సోమ 4 ఆటలు: 11-30, 2-45, 6-00, 9-30. గం॥

రాజేశ్వర్ - సికింద్రాబాద్ శుక్ర, శని, ఆది, సోమ 3 ఆటలు: 2-45, 6-00, 9-30 గం॥

శ్రీ నివాస్ - వరంగల్.

(Nima) — నవయుగ రిలీజ్.





Edited Printed and Published [illegible] for the Golkonda Publications [illegible]